
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 5 జూలై 2025 | 16 పేజీలు



### కాంగ్రెస్ సభ పేరును..
# సామాజిక అన్యాయ సమర భేరీగా మార్చుకోండి

- ఏం ఉద్ధరించారని సభ పెడుతున్నారు?
- అర్ధశతాబ్ద కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీని సీఎం చేశారా?
- లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీవైపు చూస్తుంటే ఓర్వలేకే యూరియా కొరత పేరుతో డ్రామాలు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ఏకలవ్య స్కూల్ లో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం





**సూర్య కోనరావుపేట**

కాంగ్రెస్ ఏం ఉద్ధరించిందని 'సామాజిక న్యాయ సమర భేరీ' సభను నిర్వహిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. "ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని అర్ధశతాబ్దానికిపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇన్నేళ్లలో ఒక్కసారైనా బీసీని ప్రధాన మంత్రిని, ముఖ్యమంత్రిని చేయలేదు? దళిత, బడుగు, బలహీన వర్గాలు అత్యధిక లబ్ది పొందే అవకాశమున్న 6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది. మరి ఏ ముఖం పెట్టుకుని సభను నిర్వహిస్తున్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రజలకు సమాధానం చెప్పాలి. లేకుంటే ఆ సభకు "సామాజిక అన్యాయ సమర భేరీ" అని పేరు మార్చుకోవాలి"అని పేర్కొన్నారు. శుక్రవారం (మిగతా 2లో)

# ఆటోను ఢీ కొట్టిన స్కూల్ బస్సు

- పలువురికి గాయాలు.. ముగ్గురు పరిస్థితి విషమం
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని మైదం బండ గ్రామ పరిధిలో ఆటోను వెనుక నుండి స్కూలు బస్సు ఢీకొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. స్కూల్ వ్యాన్ కేశనపల్లి గ్రామానికి చెందిన కూలీల ఆటోను వెనుక ఢీ కొట్టడంతో పలువురికి గాయాలైనాయి. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సెంటర్ కాలనీకి చెందిన స్కూల్ వ్యాన్ ముత్తారం మండల కేంద్రానికి విద్యార్థులను చేరవేసే క్రమంలో మైదం బండ సమీపంలో ఆటోకు సైడ్ కొట్టే సందర్భంలో మరొక ఆటోను ఢీ కొట్టడంతో 9 మందికి గాయాలు (మిగతా 2లో)





### తన పుట్టిన రోజు సందర్భంగా
# 20 వేల సైకిళ్ల పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

- టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందజేయనున్న కేంద్ర మంత్రి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 11న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, రెసి డెన్సియల్ స్కూళ్ల లో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులతో పాటు భారీ ఎత్తున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు.



తన పార్లమెంట్ పరిధిలోని జిల్లాల వారీగా చూస్తే.... కరీంనగర్ జిల్లాలో పదో తరగతి చదువుకునే బాలబాలికలు 3096 మంది ఉన్నా రు. రాజన్న సిరిసిల్లలో 3841, జగిత్యాల జిల్లా లో 1137, సిద్దిపేటలో 783, హన్మకొండ జిల్లా లో 491 మంది వెరసి 9348 మంది బాలబాలి కలు టెన్త్ క్లాస్ అభ్యసిస్తున్నారు. అట్లాగే కరీం నగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లు

(మిగతా 2లో)

### ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేసుకుని
# ప్రభుత్వ సాయం పొందండి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- చెక్ డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, చెక్ డ్యాంల నిర్మాణంకు లోతు వాగు పరిశీలన
- గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో పర్యటన

2లో



# నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్
- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**సూర్య ఇబ్రహీంపట్నం**

వార్షిక తనిఖీ లో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ జిల్లా (మిగతా 2లో)

# కాంగ్రెస్ సభ పేరును..
# సామాజిక అన్యాయ సమర భేరీగా మార్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశాం. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి విద్యార్థులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. గిరిజన నృత్యాలతో ఆకట్టుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులు, జిల్లా బీజేపీ నేతలతో కలిసి పాఠశాలను సందర్శించిన బండి సంజయ్ అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల సమస్యలపై అధ్యాపకులు, విద్యార్థులతో ఆరా తీశారు. అనంతరం విద్యార్థుల విజప్తి మేరకు ల్యాబ్, ఇతర సౌకర్యాలను కల్పిస్తానని, దీంతోపాటు ఎంపీ నిధులతో సోలార్ ప్లాంట్, డిజిటల్ బోర్డును కూడా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 20 వేలకుపైగా గిరిజన జనాభా ఉన్న మండలాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. 728 స్కూల్స్ లక్ష్యం కాగా, దాదాపు 500 స్కూల్స్ ప్రారంభమైనయ్. 1.5 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూళ్లలో %××ు-జీజుజు ఒ చీజుజు% ఆన్లైన్ కోచింగ్ ఇస్తున్నారు. గిరిజన బిడ్డలకు అర్థం కావడం కోసం ప్రాంతీయ భాషలను నేర్పేందుకు సంబంధిత భాషా బోధకులను నియమిస్తున్నాం. ఇక్కడి నుండి మెడిసిన్, ఇంజినీరింగ్, ఐటీ, లా తదితర కోర్సులకు గ్రాడ్యుయేషన్/పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవాలనుకునే విద్యార్థులకు జాతీయ స్కాలర్‌షిప్ స్కీమ్ కింద సాయం చేస్తున్నాం. %వీ.రాష్ట్రఅశ్రీ,.రాష్ట్ర.ణ% వంటి కోర్సులు చదవాలనుకునే %బా% విద్యార్థులకు నేషనల్ ఫెలోషిప్ అందిస్తున్నాం. విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే వాళ్లకు నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ను అందిస్తున్నాం అని అన్నారు.సామాజిక న్యాయ సమరభేరి పేరును మార్చుకోవాలని సూచిస్తున్నా. దాని స్థానంలో సామాజిక అన్యాయ సమర భేరీ పెట్టుకుంటే మంచిది. కాంగ్రెస్ ఏం ఉద్దరించిందని ఈ సభను పెడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ దేశాన్ని అర్ధశతాబ్దానికిపైగా కాంగ్రెస్ పాలించింది. ఇన్నేళ్లలో ఒక్కసారైనా బీసీని ప్రధానమంత్రిని చేశారా? బీజేపీ బీసీని ప్రధానిని చేసింది. దళిత వర్గానికి చెందిన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును, మైనారిటీకి చెందిన అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా చేసిన ఘనత కూడా బీజేపీదే. చరిత్రలో ఎన్నడూలేని విధంగా 27 మంది ఓబీసీలను, 12 మంది దళితులను, 6గురు దళితులను, 8 మంది మహిళలను కేంద్ర కేబినెట్ లో చోటు కల్పించిన చరిత్ర బీజేపీదే. బీసీనైన నన్ను కేంద్ర మంత్రిగా చేసింది. పార్టీ పరంగా నాతోపాటు లక్ష్మణ్, దత్తాత్రేయలకు అనేక పదవులిచ్చింది బీజేపీ. బీసీకి చెందిన మోదీని ప్రధాని అయితే చాయ్ వాలా అంటూ హేళన చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.యూరియా కొరతపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కావాలనే కేంద్రాన్ని బదనాం చేస్తున్నాయి. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధమవుతుంటే ఓర్వలేక బదనాం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుభవజులు. అధికారులు ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవాలు గ్రహించాలని కోరుతున్నారు. తెలంగాణకు గత సీజన్ లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే కేంద్రం 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇచ్చింది. అదనంగా దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా ఇచ్చింది. ఈ సీజన్ లో కూడా కోరినంత యూరియా ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. కానీ గత సీజన్ లో అదనంగా కేటాయించిన యూరియా ఎటు పోయింది? వాటిని ఏం చేశారో లెక్కలు చెప్పకుండా కేంద్రాన్ని బదనాం చేయడం సరికాదు. ఈ విషయంలో అడ్డదారులు పడితే తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనను కూడా కేంద్రం సానుకూల ధోరణితో పరిశీలించేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలు చెప్పాలని కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,వేములవాడ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, గోపాడి సురేందర్ రావు,అల్లాడి రమేష్, మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, మాజీ వైస్ ఎంపిపి తీగల రవీందర్ గౌడ్,నాయకులు వెలిశాల రవీందర్,గొట్టే రామచంద్రం, బొల్లారం తిరుపతి, ఆకుల నాగరాజు, అనుపాటి బాపురెడ్డి,ఆంబోజి లక్ష్మి నారాయణ,బిజెవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తిచేసుకుని ప్రభుత్వ సాయం పొందండి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించు కోవాలని.. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గంభీరావుపేట మండలం గోరంటాల, ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, వీర్నపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిర్ణీత స్థలంలో ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. విడతల వారిగా మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు అధికారులు సహకరించాలని సూచించారు. గోరంటాలలో ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో జాప్యం అవుతుండడంపై అసహనం వ్యక్తం చేశారు. వీర్నపల్లి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలించి, అధికారులను అభినందించారు.

**- చెక్ డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

గంభీరావుపేట మండలం గోరంటాలలో లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి సర్వే



చేయాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటన లో డీఆర్డీఓ శేషాద్రి, ఎంపీడీవోలు తాసిల్దార్లు, సంబంధిత అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన స్కూల్ బస్సు

(మొదటి పేజీ తరువాయి)

అయినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని తగు చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ముత్తారం ఎస్సై పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండ దంతో కరీంనగర్ హాస్పిటల్‌కి తరలించినట్లు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య ఓదెల**



ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామానికి చెందిన రావర్తి రాజు యాదవ్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కావేరి సీడ్స్‌లో ఎంప్లాయ్‌గా పని చేస్తున్న రాజు ఉద్యోగ రీత్యా ఓదెల నుండి పెగడపల్లికి వెళ్లే క్రమంలో ఉదయం 10:30 సుమారులో ఓదెల మల్లికార్జున స్వామి టెంపుల్ సమీపంలో బైక్ పై వెళ్తుండగా సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ వెనుక నుండి ఢీ కొట్టడంతో తలకు బలంగా గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య శిరీష, ఇద్దరు పిల్లలు రిషి కుమార్,లడ్డు ఉన్నారు. పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి కి తరలించారు.

## తన పుట్టిన రోజు సందర్భంగా 20 వేల సైకిళ్ల పంపిణీ చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. ఒక్కో డివిజన్‌కు 50 చొప్పున సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. వీటితోపాటు ఒక్కో మండలానికి వంద చొప్పున సైకిళ్లను అదనంగా పంపిణీ చేస్తారు. అట్లాగే హుజూరాబాద్, జమ్మికుంట, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీల పరిధిలో ఒక్కో వార్డుకు 50కి చొప్పున పంపిణీ చేస్తారు. ఇక గ్రామ పంచాయతీల వారీగా 10 నుండి 25 సైకిళ్ల చొప్పున పంపిణీ చేయనున్నారు. వెరసి తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు సైకిళ్ల తయారీలో పేరుగాంచిన ప్రముఖ సంస్థకు నెల రోజుల క్రితమే ఆర్డర్ కూడా ఇచ్చారు.ఇప్పటికే 5 వేల సైకిళ్లు కరీంనగర్ కు వచ్చాయి. తొలి దశలో ఐదు వేల సైకిళ్లను ఈనెల 8 లేదా 9వ తేదీన పంపిణీ చేసేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. మిగిలిన సైకిళ్లు కూడా వచ్చిన వెంటనే అసెంబ్లీ నియోజకవర్గాల, మండలాల వారీగా పంపిణీ చేయనున్నారు. ఇక సైకిళ్ల ఖర్చు వివరాలకు వస్తే ఒక్కో సైకిల్ ను రూ.4 వేల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సైకిల్ రాడ్ కు ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇంకోవైపు బండి సంజయ్ ఫోటోను ముద్రించనున్నారు.

**- టెన్త్ విద్యార్థులకే ఎందుకంటే....**

ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూల్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం.

## నేరాల నివారణే లక్ష్యంగా పని చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారణే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు,సిబ్బంది సన్నద్దంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజుల్లో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రాములు ,మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ,ఇబ్రహీంపట్నం ఎస్.ఐ అనిల్, ఎస్.ఐ లు శ్రీకాంత్, రాజు, నవీన్ రాజు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 5 జూలై 2025




# మహనీయుల సేవలు చిరస్మరణీయం

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ - ఘనంగా రోశయ్య జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మహనీయుల సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జయంతి, వేడుకలను దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ మరియు జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు



లు అర్పించారు.

**- దొడ్డి కొమురయ్యకు నివాళి**

జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించ గా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో డి.వై ఎస్ ఓ రాందాస్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రాజ మనోహర్ రావు, జిల్లా అధికారు లు, సిబ్బంది, ఆయా కుల సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ఆదర్శ మండల సమాఖ్య సేవలు భేష్

- ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డుకు ఎంపికవడం అభినందనీయం
- మహిళా సమాఖ్యకు నిరంతరం ఆదాయం చేకూరేందుకు గ్యాస్ ఏజెన్సీ మంజూరు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- కలెక్టర్‌ను కలిసిన ఆదర్శ మండల సమాఖ్య సభ్యులు

**సూర్య,ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య సేవలు భేష్ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కొనియాడారు. మండల సమాఖ్య కేంద్ర గ్రామీ ణాభివృద్ధి శాఖ ఆత్మ నిర్భర్ సంఘాతన్ అవార్డు కు ఎంపిక కాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య బ్యాంకు రుణాల అందజేత, రికవరీ,



క్రమం తప్పకుండా సమావేశాల నిర్వహణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుం డడంపై జిల్లా కలెక్టర్ అభినందించారు.

**- నిరంతర ఆదాయానికి గ్యాస్ ఏజెన్సీ మంజూరు**

ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య కు నిరంతరం ఆదాయం వచ్చేలా గ్యాస్ ఏజెన్సీ మంజూరు చేయాలని డీఆర్డీఓ శేషాద్రిని కలెక్టర్ ఆదేశించారు. గ్యాస్ ఏజెన్సీతో మండల సమాఖ్య ఆర్థికంగా మరింత బలపడుతుందని పేర్కొన్నా రు. మండల సమాఖ్య బాధ్యులు ఎస్ హెచ్ జీ సభ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, డి.పి.ఎం. వంగ రవీందర్, ఏపీఎం వాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు,ఓబిలు,ఎస్‌హెచ్‌జీ సభ్యు లు, వివోఏలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- గంభీరావుపేట ఎస్సై రమాకాంత్**

**సూర్య గంభీరావుపేట**



విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంభీరావు పేట ఎస్సై రమాకాంత్ పేర్కొన్నా రు.శుక్రవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి ప్రణాళికతో చదివితే మంచి ఉద్యోగాలు సాధించవచ్చని సూచిం చారు. విద్యార్థుల తల్లిదండ్రులు కొంత సమయాన్ని తమ పిల్లల కోసం కేటాయించాలని వారి దినచర్యను గమనిస్తూ ఉండాలని ఎవరైనా మాదక ద్రవ్యాలు సరాపరా చేస్తున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అం దించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట బహుజన వీరుడు స్వర్గీయ దొడ్డి కొమరయ్య వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించా రు. ఈ కార్యక్రమంలో మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు కుంభాల మల్లారెడ్డి, బొల్లి రామ్మోహన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సంపత్, పూర్ణ చందర్, కల్లూరి రాజు, పట్టణ యూత్ అధ్యక్షులు మనోజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ వంటగది తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**- హాస్టల్ పరిసరాలు, వంటగది, ఆహార నాణ్యతపై సమీక్ష**

**సూర్య కోనరావుపేట**



మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ శుక్రవారం పరిశీలించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటనకు ముందుగా హాస్టల్ పరిసరాలు, వంటగది, నిల్వలైన బియ్యం, కూరగాయలు, పండ్లు, త్రాగు నీరు తదితరాలను పరిశీలించారు. మెనూ అమలు, విద్యార్థుల సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## పోక్సో, ట్రాఫిక్ అవేర్నెస్,డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో స్థానిక ఎస్సై వేముల లక్ష్మణ్ ఫోక్సో చట్టం గురిం చి విద్యార్థిని విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ గురించి, డ్రగ్స్ వాడకం వల్ల విద్యార్థులు వారి జీవితంలో ఎదుర్కొనేటువంటి సమస్యల గురించి సవివరంగా వివరించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించవద్దని,డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారు మాత్రమే వాహనాల నడపాలని, పిల్లలు ఎట్టి పరిస్థితిలో వాహ నాలు నడపకూడదని, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె అశోక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చంటి బాబు, ప్రతాప్ కుమార్, సతీష్, లక్ష్మణ్ బాలాజీ, రామచంద్రం, పావని అలేఖ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నాయకున్ని పరామర్శించిన కేంద్ర మంత్రి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు కుమ్మరి దిలీప్ ఇటీవల ప్రమాదానికి గురై రెండు కాలు విరగగా శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శిం చారు. ఆయన వెంట బిజెపి జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన ప్రభుత్వ విప్ ఆది

**సూర్య, వేములవాడ**



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్ర వారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గేతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాసేపు ముచ్చ టించారు. వేములవాడ నియోజకవర్గ వర్గ అభివృద్ధిపై ఖర్గే ఆది శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు.

## ఓటరు జాబితా రూపకల్పనపై అవగాహన

**- బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం**

**- తహసిల్దార్ మారుతి రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**



ప్రతి ఉద్యోగి ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలని తహసిల్దార్ మారుతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో బూత్ స్థాయి అధికారులకు బిఎల్‌ఓలకు సూపర్వైజర్లకు ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ పాతూరి మహేందర్ రెడ్డి విధులు ఓటరు జాబితా రూపకల్పనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే పాలనలో భాగంగా నేరుగా లబ్ధిదారుల ఇంటికే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాను సరం బోయినపల్లి మండలం దేశాయి పల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులు కళ్యాణం భారతమ్మ కుటుంబ సభ్యులకు నలభై ఐదు వేల రూపాయల (45000) చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి అందజేయ డం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఒంటెల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏమిరెడ్డి సురేందర్ రెడ్డి, సంధి శ్రీనివాస్ రెడ్డి, కొంకటి మధుకర్, ఒంటెల లక్ష్మరెడ్డి, గోపు బాపు రెడ్డి, లక్ష్మన్, దిలీప్ పాల్గొన్నారు.

## రైలు బడిలో - విద్యార్థుల గోరింటాకు ఉత్సవం

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని కంది కట్కూరు(ఎస్సీ)కాలనీ మండల ప్రాథమిక పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా ఆడపడుచుల పండుగ విద్యార్థులు గోరింటాకు ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అను వోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఆయా జంగిటి లత విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కలుషిత ప్రాంతాలను శుభ్రపరచడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల మునిసిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద నగరంలో వ్యర్థ నివారణ, డ్రెయిన్‌లు, వాగులు, ప్రభుత్వ భూముల శుభ్రపరిచే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. శుక్రవారం గోవిందపల్లి కాలువ 6వ వార్డు, రామాలయం పక్కన ఉన్న ఈండౌమెంట్ భూములు 18వ వార్డు, పెద్ద నాలా, కాలువ



వద్ద 1వ వార్డు, శంకులపల్లి 14వ వార్డు, సోడా సెంటర్ ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమాలను డ్రైవ్ మోడ్‌లో తీసుకోవాలని, మునిసిపల్, నీటిపారుదల, ఈండౌమెంట్ శాఖల మధ్య సమన్వయం కావాలని ఆదేశించారు. ప్రైవేట్ భూముల యజమానులు తమ భూముల్లోని ముల్ల మొక్కలు, చెట్ల పొదలు తొలగించకపోతే, జరిమానాలు విధించి, ఆ మొత్తం డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ పనుల్లో అధికారులు అత్యంత చురుకుగా పాల్గొనాలని, ప్రజలకు కనిపించేలా పర్యావరణ పరిశుభ్రత కనిపించాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో, సమయానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## విద్యుత్ అంతరాయల పట్ల అప్రమత్తంగా లేకపోతే కఠిన చర్యలు తప్పవు

### - ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం

**సూర్య మెట్‌పల్లి**

ప్రస్తుత వర్ష కాలంలో బ్రేక్ డౌన్ తదితర సందర్భాల్లో విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సత్వరం స్పందించి మరమ్మతులు చేపట్టక విద్యుత్ పునరుద్ధరణ సకాలంలో చేయకపోతే కఠినమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. మెట్‌పల్లిలో నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా, కొత్త కనెక్షన్లు పౌర సేవా పత్రం అనుసరించి వేగంగా విడుదల చేయడం ప్రధాన అంశాలని, తదనుగుణంగా పురాతన విద్యుత్ లైన్లు,సబ్ స్టేషన్‌లలో లోపాలు సరిదిద్ది,



నెట్వర్క్‌ను ఆధునీకరించాలని, తద్వారా శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయాలని, నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించడానికి ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలని సూచించారు. కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చే ప్రక్రియలో సిబ్బంది విధిగా ఉండాలని, రైతులను అట్టి పనులకు పురమాయించి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని అన్నారు. గత నెలరోజుల్లో డివిజన్ పరిధిలో సంభవించిన విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకూడదని, అందుకు సిబ్బంది అన్ని ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని ఆదేశించారు. ప్రతీ రోజు ఉదయం 8 గంటల్లోగా ఏఈలు తమ కార్య క్షేత్రంలో మొత్తం సిబ్బందిని ఒకేచోట సమావేశపరిచి రక్షణ సామగ్రి వాడకంపై అవగాహన కల్పించి విలువైన తమప్రాణాలు, ప్రజల, పశువుల ప్రాణాల రక్షణకు ప్రతిజ్ఞ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ మధుసూదన్,డిఈ టెక్నికల్ గంగారం, ఏడీఈలు మనోహర్, రఘుపతి, ఏఈ లు రవి, ప్రదీప్, శివకుమార్, అజయ్ తదితరులు, ఏఏఓ భూమయ్య, సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మారెడ్డికి పీహెచ్‌డీ డాక్టరేట్

**సూర్య ఎండపల్లి**

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మారెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ లభించింది. మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన పందిళ్ళ రాధమ్మ,నరసింహారెడ్డి దంపతుల కుమారుడు సీనియర్ జర్నలిస్ట్, పరిశోధక విద్యార్థి లక్ష్మారెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం అడ్వార్టైస్మెంట్స్ ఏ స్టయిలిటిస్టిక్ స్టడీ పరిశోధన గ్రంథానికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ, పీహెచ్‌డీ, డిగ్రీ లభించింది. ఈ పరిశోధనను ఆంగ్ల విభాగానికి చెందిన ప్రొఫెసర్ వి. శ్రీనివాస్ రిటైర్డ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రకటనలు సృజనాత్మక సాహిత్యంలో భాగమని నిరూపించడమే ఈ అధ్యయన ఉద్దేశ్యం. ప్రస్తుతం హైదరాబాదులో ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది హిందూ' లో స్పెషల్



కరస్పాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మారెడ్డికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో దాదాపు ఇరవై ఏళ్ల అనుభవం ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్, ఆర్ట్స్ కళాశాల నుంచి 2004లో మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, ఎంసీజే పూర్తిచేశారు. అనంతరం నిజాం కళాశాలలో ఎంఏ ఇంగ్లీషు చేసి 2006 లో హైదరాబాదులోని ఒక ఇంగ్లీషు పత్రికలో రిపోర్టర్‌గా జర్నలిజం జీవితాన్ని ప్రారంభించారు. ఫోటో జర్నలిజంలో ఆయనకు ప్రత్యేక అభిరుచి వుంది. అయన ఫోటోస్ పలు పత్రికల్లో ప్రచురిం చబడ్డాయి, బహుమతులు గెలుచుకున్నాయి. లక్ష్మా రెడ్డికి పీహెచ్‌డీ డిగ్రీ లభించినందుకు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మిత్రులు, పలువురు జర్నలిస్టులు అభినందనలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కోరుట్ల రూరల్**


శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు బోగ రవికుమార్ ఆధ్వర్యంలో సనాత ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ఏర్పడిన ఈ సమస్త వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ హైకోర్టు అడ్వకేట్ చెరుకుపల్లి రాజేష్ బాబు ఆధ్వర్యంలో కోరుట్లలో ఆదర్శ నగర్ ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉచిత హెూలిస్టిక్ అక్యుపంక్చర్ థెరపీ సాంబారి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని తేదీ జూన్ నెలలో ప్రారంభించారు. ఇట్టి సదవకాశాన్ని కోరుట్ల ప్రజలు మండల ప్రజలు కూడా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాం. ప్రతి శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ఆకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మా శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ కోరుట్ల ప్రముఖులు సందర్శన నిమిత్తము విచ్చేసిన మిత్రులకు జాతీయ స్థాయి అవార్డు గ్రహీత మంచాల జగన్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కుమార్‌కు సంస్థ నుండి చిరు సన్మానము చేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు బోగరవి కుమార్ చేతుల మీదుగా, జిల్లా అధ్యక్షులు ముక్క దాము, ఉపాధ్యక్షులు సంపట మల్లయ్య, కార్యదర్శి తుమ్మల పెల్లి మహేష్, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ అదువల ప్రభాకర్ నాయకత్వంలో కోరుట్ల ఉచిత వైద్య సేవా ఇన్చార్జ్, ఎడెలి రాజారాం, పాల్గొన్నారు.



## ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**సూర్య కోరుట్ల టౌన్**

ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోపరేటివ్ (IYC-2025) కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కోరుట్ల వారి ఆధ్వర్యంలో మాస్ ప్లాంటేషన్ డ్రైవ్ ఏక్ వేడ్ మాకే నామ్



అనే కార్యక్రమం నిర్వహించి సంఘ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అలిశెట్టి భూంరెడ్డి, ఉపాధ్యక్షులు పాతర్ల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు పిట్టల సురేష్,ఓలెపు రాజేష్, గడ్డం సత్తమ్మ,అల్లెం లక్ష్మి,ప్రత్యేక అధికారి ఎం.డి అసద్, అసిస్టెంట్ రిజిస్టార్, రైతులు, బ్యాంక్ సిబ్బంది, సంఘ సభ్యులు,కార్యాలయ సిబ్బంది బుచ్చయ్య, కార్యదర్శి యం.డి తజోద్దీన్ బాబా, ఏకిన్ పూర్ కార్యదర్శి సిరికొండ నరేష్, మారుపాక మధు, కాంగ్రెస్ నాయకులు ఆడెపు మధు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి

**సూర్య,రాయికల్**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాయికల్ మండల శాఖ పక్షాన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న రాయికల్ మండల ఉపాధ్యాయులకు



డ్యూటీ సర్టిఫికెట్స్ అందజేయాలని కోరుతూ రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎపిఓ కండ్లె సుష్మ,సూపరింటెండెంట్ యస్.ప్రవీణ్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వర శర్మ, వేముల మధు,మండల శాఖ అధ్యక్షులు కొండూరి రజనీకాంత్, సభ్యులు పి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత మహర్షికి ఘన సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



ముంబైకి చెందిన ఇండియన్ ఒలంపియాడ్ నిర్వహించిన బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డులలో భాగంగా 2024-2025 సంవత్సరానికి పట్టణానికి చెందిన నిఖిల్ భరత్ హైస్కూల్ ప్రిన్సిపాల్ వి.బి మహర్షి ఎంపికై ఇటీవల అవార్డును అందుకోగా,పట్టణానికి చెందిన వినాయక నగర్ సొసైటీ సభ్యులు వి.బి మహర్షిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తోట ప్రవీణ్, ఉపాధ్యక్షులు సాంబారి శ్రీనివాస్, క్యాషియర్ గిరి, తోట ప్రసాద్, భోగ మురళి, మారుతి, పర్రె శంకర్, కోరే రమేష్, గంగా రెడ్డి, నారాయణ, శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

## ఆషాడ మాసంలో గోరింటాకుతో ఆరోగ్యం

**సూర్య మల్యాల**



ఆషాడ మాసంలో స్వచ్ఛమైన గోరింటాకు వేసుకుంటే ఆరోగ్యానికి బావుంటురని మండల విఓఎలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రములోని ఉషోదయ మండల సమాఖ్య కార్యాలయంలొ గోరింటాకు సంబరాలు నిర్వహించారు ఈ కార్య క్రమంలో ఏపీఎం చిన్న రాజయ్య, ఏపిఓ శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆమని, కార్యధర్శి జ్యోతి, అకౌంటేంట్ సరిత, వి.ఒ.ఎ తదితరులు పాల్గోన్నారు.

# విత్తన శుద్ధి చేయడం - అధిక దిగుబడికి మొదటి మెట్టు

## - వ్యాధులు ప్రభావం తక్కువ

**సూర్య, సెంటినరీ కాలనీ**

పంటల సాగులో విత్తనశుద్ధి చాలా ముఖ్యమైన పద్ధతిగా భావించబడుతుంది. విత్తనాలను పురుగుమందులు, శిలీంధ్రనాశిని, జీవసంబంధమైన రసాయనాలతో శుద్ధి చేయడం వల్ల మొలకలను ప్రారంభ దశలోనే మట్టిలో ఉండేలా లేదా విత్తనాల ద్వారా వ్యాపించే చీడపీడల నుండి రక్షణ కలిగించవచ్చు. విత్తనశుద్ధి వల్ల మొలకలు సమానంగా వస్తాయి. వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. మొదటి దశలో స్ప్రే అవసరం తక్కువగా ఉంటుంది. ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం ఇచ్చే, పర్యావరణానికి హానికరం కాకుండా పంటల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పరిష్కార మార్గం. తెలంగాణలో వానాకాలంలో వివిధ పంటలను సాగుచేసే రైతులు నాణ్యమైన, తెగుళ్ళను తట్టుకునే పంట రకాలను ఎంచుకోవడంతో పాటు క్రింద తెలిపిన విధంగా విధిగా విత్తనశుద్ధి చేసుకోవాలి.

**- వరి**

వరి నారుమడులను సిద్ధం చేసుకునే రైతులు ముందుగా విత్తనశుద్ధి పై శ్రద్ధ వహించాలి. మెట్ట నారుమడులకు అయితే కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్‌ను తడితో పట్టించి ఆరబెట్టి నారు



మడిలో చల్లుకోవాలి. దమ్ము చేసిన నారు మడులకైతే లీటరు నీటికి 1 గ్రా. కార్బండాజిమ్ కలిపిన ద్రావణంలో 24 గంటలు నానబెట్టి, తరువాత మండే కట్టిన మొలకలను నారుమడిలో చల్లుకోవాలి. కిలో విత్తనాలు నానబెట్టడానికి లీటరు రసాయనం కలిపిన నీరు సరిపోతుంది. ఈ విధంగా శిలీంధ్రనాశినితో విత్తనశుద్ధి చేయడం వలన మొక్కకు తొలి దశలో ఆశించే అగ్గితెగులు మరియు ఆకు మచ్చ తెగుళ్ళను నివారించవచ్చు. అదేవిధంగా వరి నాట్లు వేసే ముందు నారు కట్టలను, క్లోరిపైరిఫాస్ 50% ఇసి 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపిన ద్రావణంలో 12 గం. ఉంచినట్లైతే తొలి 30 రోజుల వరకు వరి పంటను ఆశించే కాండం తొలిచే పురుగు, తాటాకు తెగులు, పచ్చదోమలను నివారించవచ్చు.

**- మొక్కజొన్న**

మొక్కజొన్న పంటలో కాండం కుళ్ళు, ఆకుమాడు తెగులు మరియు మసీకుళ్ళు అధికంగా ఆశించే ప్రాంతాలలో మ్యాంకోజెబ్ 3గ్రా.కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేసుకోవాలి. అదేవిధంగా కత్తెర పురుగు మరియు గులాబిరంగు కాండం తొలుచు పురుగు నివారణకు థయోమిథాక్సామ్ సయాం ట్రానిలిప్రోల్ 4 మి.లీ.కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.

**- పసుపు**

పసుపు పంటను దుంప వేరుకుళ్ళు తెగులు మరియు ఆకుమచ్చ తెగుళ్ళ నుండి కాపాడుకోవడానికి లీటరు నీటికి 3గ్రా. మ్యాంకోజెబ్ లేదా 3 గ్రా. మెటలాక్సిల్ కలిపిన ద్రావణంలో 40 నిమిషాల సేపు కొమ్ములను ఉంచి బయటకు తీసి నీడలో ఆరబెట్టాలి. పసుపు కొమ్ము/విత్తనాలకు పొలుసు పురుగు ఆశించి ఉన్నప్పుడు శిలీంధ్రనాశినితో పాటు లీటరు నీటికి 5 మి.లీ. మలాథియాన్ మరియు 2 మి.లీ. మోనోక్రోటోఫాస్ కూడా కలిపి, తర్వాత నీడలో ఆరబెట్టి, నీటిని మార్చి 5గ్రా. ట్రైకోడెర్మా విరిడె కలిపినా ద్రావణం లో ముంచి కొమ్ములని నీటిలో ఆరబెట్టు కోవాలి.

# చదువుల్లో రాణించి జీవితంలో ఎదగాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యార్థులు కష్టపడి చదవి జీవితంలో ఎదగాలని పోటీ ఉన్నా గెలుపొంది తీరాలని మనకంటూ చరిత్రను సృష్టించేలా ఒక పేజీ ఉండాలని పెద్దపల్లి ఏసీపి గజ్జి క్రిష్ణ యాదవ్ అన్నారు. పెద్దపల్లిలో మహాత్మ జ్యోతిభాపూలే పాఠశాల, కళాశాల విద్యార్థులతో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మనకు ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని తల్లి తండ్రి తరువాత ఒక గురువు మాత్రమే మన ఎదుగుదలకు దోహదపడతారని విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. తాను కూడా గురుకులంలోనే చదివానని గురువులు నేర్పిన చదువుతో ఉద్యోగం సాధించి అంచెలంచెలుగా ఎదిగి మీ ముందు నిల్చున్నానని



ఆయన బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు. సినిమాలు వేరు జీవితం వేరని ఇంటర్ నెట్ ప్రపంచంలో మంచి చెడు తెలుసుకొని మంచిని స్వీకరించాలని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసవుతూ యువత పెడదారి పడుతున్నారని సక్రమ మార్గంలో పయనిస్తే జీవితం పూల వనంలా మారుతుందన్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు తారసపడినా భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా చదువుల్లో బాలికలదేపై చేయి ఉందని ఈ విద్యా సంవత్సరం కూడా బాగా చదవాలన్నారు. తల్లి దండ్రులతో ప్రేమగా ఆప్యాయంగా నడుచుకోవాలని క్రమశిక్షణతో మంచి పేరు తెచ్చుకొని జిల్లా కీర్తిని చాటాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సమాజంలో మత్తుపదార్థాలను నిర్మూలించాలంటూ ప్రతిజ్ఞ చేసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్ రావు, జ్యోతిబాపూలే కళాశాలల ఆర్‌సీఓ ఎం. అంజలి, ప్రిన్సిపల్ మణిదీప్తి, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనానికి తరలిన రామగిరి మండల నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనంకు శుక్రవారం సాయంత్రం రామగిరి మండల పార్టీ నాయకులు బయలుదేరారు. మండలం శాఖ అధ్యక్షులు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో రామగిరి మండలం నుండి బయలుదేరిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, రామగిరి మండలం బిసి సెల్ అధ్యక్షులు బండారు సదానంద నేత, మాజీ సర్పంచులు కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ (రత్నాపూర్), తీగల సమ్మయ్య ముదిరాజ్ (నాగేపల్లి), రామగిరి మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్ (లొంకకేసారం), కొలిపాక సారయ్య (కల్వచర్ల), తీగల సదయ్య (నాగేపల్లి), ఆయిందాల కొమరయ్య (నవాబ్ పేట), కల్వల శంకర్(బేగంపేట), తొగరి చంద్రయ్య (లద్నాపూర్), పుల్లెల కొమురయ్య (రాజాపూర్), నాయకులు సందెల కుమార్, తీగల రాయ మల్లు, ఇమ్మడిశెట్టి సారయ్య, అడ్డూరు ప్రవీణ్, శ్రీకాంత్ సమావేశానికి హాజరయ్యారు.



## హైదరాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు


**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కర్గే బహిరంగ సభకు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులచే ఆ పార్టీ జాతీ అధ్యక్షుడు నిర్వహించే సమావేశమునకు మండలము నుండి కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లాగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, సీనియర్ నాయకులు, తదితరులు తరలి వెళ్ళిన వారిలో ఉన్నారు.

## పందిళ్ళలో ఘనంగా మడేలయ్యా బోనాల పండుగ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్యా స్వామి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలను నెత్తిన భూమి డబ్బు చప్పులతో శివసత్తుల పూనకాలతో పురవీధుల గుండా మడేలయ్యా స్వామి ఆలయాన్ని చేరుకొని మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా తమ పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మడేలయ్య స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడెపు రాజు, రవి, రజక కుల సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిపై కుక్క దాడి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీను టిఫిన్ సెంటర్ ప్రాంతంలో ఒక చిన్నారిపై శుక్రవారం కుక్క దాడి చేసింది. స్థానికంగా బ్రిక్స్ కంపెనీలో ఈ చిన్నారి తల్లిదండ్రులు కట్ చేస్తున్నారు చిన్నారి బయట ఆడుకుంటుండగా ఒక దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## మంచినీటి నిర్వహణపై సమీక్ష సమావేశం

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తాగునీరు నిర్వహణపై శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో భాస్కరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. మంచి నీటి నిర్వహణకు సంబందించి ఏమైనా సమస్యలు ఏర్పడితే తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ట్యాంక్ రిపేర్లు, పైప్ లైన్ లికేజిలు లేకుండా చూడాలన్నారు. వర్షకాలం దృష్ట్యా చిత్తడి ప్రదేశాలు, ఇళ్లలోని మరుగు ప్రదేశాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. శుక్రవారం, మంగళవారం డ్రై డే నిర్వహించి, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో అవసరమైన డ్రైన్లు, సోక్ పీట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సంధ్య, శ్రావణి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు నిర్వహించనున్న క్యాంపస్ ప్లేస్మెంట్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రముఖ కంపెనీలు అయినటువంటి ఫాక్స్ కాన్, రైటర్, తేజస్ నెట్వర్క్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలి సర్వీస్, టీం లీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్‌ను నిర్వహించనున్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు, మౌలిక సౌకర్యాలు ఉద్యోగ సాధనలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యం పెంపొందించడంలో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అక్రమార్కుల గుండెల్లో సింహ స్వప్నం

**- ఇసుకాసురులను వణికిస్తున్న ఆర్ఐ - అక్రమ మట్టి, ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం**

**- 13 ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేతలో కీలక పాత్ర**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ప్రకృతి సహజ సంపద ఇసుక, మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కుల గుండెల్లో సింహస్వప్నంలా వారి అక్రమాలకూ అడ్డుకట్ట వేస్తూ వృత్తి ధర్మాన్ని నెరవేస్తున్న ఒంటరి ధీరుడు రెవెన్యూ అధికారి శ్రావణ్. మండలానికి విచ్చేసి కేవలం 9 నెలలే అయినప్పటికీ తనదైన శైలిలో ఇసుక అక్రమ రవాణా, అక్రమ మట్టి తరలింపుపై ప్రత్యేక ద్రుష్టి సారిస్తూ అటు అక్రమార్కులను వణికిస్తూ మండల ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్నారు. అక్రమ ఇసుక, అక్రమ మట్టి తరలిస్తున్నారన్న సమాచారం తెలిస్తే చాలు వాహనాలను సీజ్ చేసే వరకు విడిచిపెట్టడు అని పలువురు అతని పనితీరుపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. రేయింబవళ్లు



విధులు నిర్వహిస్తూ ఇసుక అక్రమ ట్రాక్టర్లపై, అక్రమ మట్టి టిప్పర్లపై పంజా విసురుతున్నారు.

**- ఉదయం పదింటికి పర్మిషన్..**

**- ఏడింటికే వాగులోకి ట్రాక్టర్**

**- ఎమ్మార్వో ఆదేశాలతో రంగంలోకి దిగిన ఆర్ఐ..**

**- 13 ట్రాక్టర్లు పట్టివేత**

మండలంలో ఉదయం 10గంటలకు ఇసుకను తరలించడానికి 33 ట్రాక్టర్లకు పర్మిషన్ ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ఏడు గంటలకే అక్రమంగా ఇసుకను వెంకటాపూర్ నుండి సరాపూర్‌కు తరలిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ సుజాత ఆదేశాల మేరకు ఆర్ఐ శ్రావణ్ రెవెన్యూ అధికారులతో కలిసి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను వెంబడించగా 13 ట్రాక్టర్లు దొరికాయి. వెంటనే వాటిని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుండి పారిపోయిన మరిన్ని ట్రాక్టర్స్ డీటెయిల్స్ తెలుసుకునే పనిలో ఉన్నారు. కాగా 13 డాక్టర్ల డ్రైవర్లపై చర్యలు తీసుకోనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.



# బీడీ కార్మికులకు నాణ్యతమైన తునికాకు సరఫరా చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు**

**సూర్య మెట్‌పల్లి**

బీడీ కార్మికులకు సరఫరా చేసే నాసరికం తునికాకు వాపసు తీసుకొని నాణ్యమైన తునికాకు సప్లై చేసి నెలకు సరిపడా ముడి సరుకు ఇచ్చి చేతినిండా పని ఇవ్వాలని తెలంగాణ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా,సుతారి రాములు డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులో రాజ్ కమల్ (శివాజీ బీడీ) బీడీ సెంటర్ పరిధిలో 32 బ్రాంచ్ ల బీడీ కార్మికులు శివాజీ బీడీ సెంటర్ ముందు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ. గత కొన్ని నెలలుగా బీడీ ఫ్యాక్టరీ నుండి నాసరికం (థర్డ్ పార్టీ) ముక్కుడు దొడ్డు నలుపు తదితర



రకాలుగా నిలువ ఉన్న ఆకు బీడీ కార్మికులకు అంటగట్టడంతో 1000 బీడీలకు ఇస్తే 500 బీడీలకే సరిపోతుందని మిగతాది కొనుగోలు చేసి తొట్టి నింపుతూ తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నాసరికం తునికాకు సరఫరా నిలిపి వేయాలన్నారు నిల్వ ఉన్న కరాబాకును కటింగ్ చేసి పై కత్తిరించి ఇవ్వాలని లేదా 300 గ్రాముల వరకి పెంచాలని డిమాండ్ చేశారు.చట్ట ప్రకారం నెలలో 26 రోజులు పని కల్పించాలని లేనిపక్షంలో రోజు 1000 బీడిలకు నష్టపరిహారంగా కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం2014 కటాఫ్ తేదీ ఎత్తివేసి పిఎఫ్ ఉన్న ప్రతి బీడీ కార్మికులకు 2000 నుండి 4000 రూపాయల జీవన భృతి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పీఎఫ్ నుండి పదవి విరమణ పొందిన బీడీ కార్మికులకు 1000 రూపాయల నుండి 5000 రూపాయల కనీస పెన్షన్ పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఈ నెల 9న జాతీయ సమ్మెలో బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలపాలని కోరారు. బీడీ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి వెంటనే తెలిపి పరిష్కరి స్తామని మేనేజర్ హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నేతలు ఎండి ఉస్మాన్, రాజన్న, లత తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ సమర భేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య,రాయికల్**



క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు శుక్రవారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తలతో తలపెట్టిన భారీ బహిరంగ సభ సమర భేరికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో రాయికల్ పట్టణ, మండల కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్ళారు. బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు పార్టీ నిర్మాణంపై దిశ నిర్దేశం చేయను న్నట్లు తెలిపారు.గ్రామ,మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,క్రియాశీల కార్య కర్తలు హైదరాబాద్ తరలి వెళ్తున్న బస్సులను రాయికల్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, అల్లిపూర్ గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి జెండా ఊపి కార్యకర్తల బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, అత్తినేని గంగారెడ్డి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్, వాసం దిలీప్,షాకీర్,శ్రీకాంత్,రవి,కొడిపెల్లి ఆంజనేయులు, కడకుంట్ల నరేష్,అశోక్,మండ రమేష్,రాకేష్ నాయక్,తలారి రాజేష్, భూమా గౌడ్,సింగని రమేష్,కొత్తపెల్లి గోపాల్,బత్తిని నాగరాజు, శివ, రాంకీ,సంతోష్, రాజేష్,రాజారెడ్డి,పల్లికొండ రమేష్,కాటి పెల్లి రాంరెడ్డి, కట్ల నర్సయ్య,సుధాకర్,ఏంబారి వెంకటేష్ గౌడ్, రాజశేఖర్,పరాచ శంకర్, ప్రసాద్, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో గోరింటాకు సంబరాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ఆషాడ మాసంలో భాగమైన "గోరింటాకు సంబరాలు" ఘనంగా నిర్వహించారు.విద్యార్థినులందరూ గోరింటాకు పెట్టుకుని ఎంతో ఆనందోత్సహాలతో కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ గోరింటాకు యొక్క విశిష్టత,గోరింట పూచింది కొమ్మ లేకుండా ఇలా పాడుకుంటూ అందంగా మురిసిపోతారనీ, మహిళలు మిగతా రోజుల్లో పెట్టుకున్నా, పెట్టుకోకపోయినా ఆషాడంలో ప్రతి ఆడపిల్ల తమ చేతులు,కాళ్ళకి అందంగా గోరింటాకు పెట్టుకుని మురిసిపోతుంటారనీ ఆయన అన్నారు. మన వాతావరణం ప్రకారం ఆషాడంలో వర్షాలు పడుతుంటాయనీ, దీంతో వాతావరణం అంతా చల్లగా మారుతుంది,సూక్ష్మక్రిములు పెరిగి అంటురోగాలు వ్యాపిస్తాయనీ,కావున అందరూ గోరింటాకు పెట్టుకోవడం వలన సూక్ష్మక్రిముల నివారణలో భాగమవుతుందనీ,వర్షాలు ఎక్కువగా పడడం వల్ల వాతావరణం చల్లబడుతుంది కానీ, ఒంట్లో వేడి అలానే ఉంటుందనీ, బయట వాతావరణానికి సమానంగా మన శరీరం మారదు దీంతో ఆరోగ్య



సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన గోరింటాకు విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వే ష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్,అప్సర్, షారూ,రజిత,సంజన, ఇందుజ, మంజుల,శ్రీజ,మమత, అపర్ణ,సౌజన్య, నాగరాణి, నిహారిక, కవిత, లావణ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఫారెస్ట్ అధికారులకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ సింగరేణి ఫారెస్ట్ కార్యాలయంలో ఇద్దరు అధికారులను శుక్రవారం కాంట్రాక్టర్లు ఘనంగా సన్మానించారు.ఆర్జీ-3 డివిజన్ నుంచి మణుగూరుకు బదిలీపై వెళుతున్న సీనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ డాక్టర్ బొడేంపూడి కళ్యాణ్‌ను, ఆర్జీ-3కి బదిలీపై నూతనంగా వచ్చిన జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ కోన మేఘనను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి,బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జువ్వాడి నర్సింగ్ రావు జన్మదిన దినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్

**సూర్య కోరుట్ల రూరల్**

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కోవెలలో కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదిన పురస్కరించుకొని కోవెలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయురారోగ్యాలతో జీవించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని ఆలయ కమిటీ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర భజన మండలి సభ్యులు అర్చకులు బీర్నంది నరసింహ చారి, బీర్నంద్ని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జోగన్‌పల్లిలో ఘనంగా జువ్వాడి జన్మదిన వేడుకలు

**- గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యవసర వస్తువులు, రెయిన్ కోట్‌ల పంపిణీ**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జవ్వాడీ నర్సింగరావు పుట్టిన రోజు సందర్భంగా జోగన్‌పల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో కోరుట్ల నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామపంచాయతీ లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులతో పాటు రేయిన్ కోట్ లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు బిట్కు సహదేవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం గౌతమ్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్, గ్రామ ప్రజలు సోషల్ మీడియా అధ్యక్షులు ఇంద్రాల అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరులో వైభవంగా మహాలక్ష్మీ బోనాలు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి పూజలు నిర్వహించారు. ఈ రోజు అత్యంత వైభవంగా ఘనంగా మహాలక్ష్మి అమ్మవారికి పూజలు చేయడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలియజేశారు. పోతరాజు ల విన్యాసాలు కుల సంఘాల పెద్దమనుషులు యూత్ సభ్యులు మహిళా సోదరీమణుల మధ్య అమ్మవారికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడాబోనంతో డప్పు చప్పులతో పురవీధుల్లో ఊరేగించారు. గ్రామంలో అందరికీ మంచి వ్యవసాయం వాణిజ్యం వ్యాపారం ఆయురారోగ్యాలతో సుఖసంపదలతో వర్ధిల్లాలని పూజలు నిర్వహించినట్లు పూజారులు, గ్రామ వడ్రంగులు, గ్రామ ప్రజలందరూ పాల్గొని అత్యంత నైనానందకరంగా పూజలు నిర్వహించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు జంగం విష్ణు, సురేష్, శేఖర్, ముఖేష్, రాజారపు రవి, రాజారపు గంగాధర్, శ్రీధర్, మొక్కులు తీర్చుకున్నారని. తెలియజేశారు.

### కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమానికి భారీ కాన్వాయ్‌తో బయలుదేరిన

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**


రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఎల్బి స్టేడియంలో శుక్రవారం స్ఫూర్తిదాయకంగా నిర్వహింపబడే గ్రామ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి ఘన స్వాగతం తెలిపేందుకు భారీ కాన్వాయ్‌తో నేడు బయలుదేరడం జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి స్థానిక పద్మనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఏర్పాటుచేసిన భారీ కాన్వాయ్‌ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ఇది చాలా హర్షించదగ్గ విషయమని ముఖ్యంగా రైతులకు బాసటగా నిలవడమే కాకుండా వారికి ఆర్థికంగా చేయూతనందించడం రైతాంగానికి గొప్ప వరమని వారు చెప్పారు.అదేవిధంగా మన భారతదేశంలోని రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం జయప్రదం చేయడానికి కృషి చేసిన ప్రతినిధులందరికీ అందరికీ నేడు సన్మానించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి శ్రేణులు మరి కార్యకర్తలతో కలిసి నేడు భారీ కాన్వాయ్‌తో వారికి కృతజ్ఞతలు తెలపడమే కాకుండా ఖర్గేకి ఘన స్వాగతం తెలపడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.కార్యక్రమంలో భాగంగా విచ్చేసినటువంటి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## దుర్గాభవానీ అమ్మవారికి వివిధ పండ్ల మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని వివిధ పండ్ల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజారులు విశేష హోరతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. నవరాత్రులలో భాగంగా చండీ హోమం నిర్వహించారు. స్టైల్ కిట్టి పార్టీ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరెసారె సమర్పించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటీ సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తనిఖీ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్ రెడ్డి పట్టణంలో గల జ్యోతి నగర్ మల్కాపూర్ రోడ్ వద్ద గల రాజు గారి బిర్యానీ అడ్డ అనే రెస్టారెంట్ని తనిఖీ చేయడం జరిగింది. ఒక కంప్లైంట్ ఆధారంగా ఈ తనిఖీ నిర్వహించడం జరుగగా ఈ తనిఖీలో రెస్టారెంట్ కిచెన్, ఫ్రీజర్‌లో ముందు రోజు మిగిలిపోయిన, వివిధ రకాల చికెన్ ఐటమ్స్ గుర్తించడం జరిగింది. ఇలా పూర్తిగా 17 కిలోలు గుర్తించి వాటిని పారవేయడం జరిగింది. చికెన్‌తో పాటుగా కార్న్, వెజ్ ఐటమ్స్ కూడా పారవేయడం జరిగింది.చికెన్ ఐటమ్స్‌లో కృత్రిమ రంగులు వాడటం జరిగింది. అలా కలర్స్ వాడటం నిబంధనలకు విరుద్ధం కనుక, మరల ఇలా కృత్రిమ రంగులు వాడకూడదు అని నోటీస్ ఇవ్వడం జరిగింది.నాన్ వెజ్ ఐటమ్స్‌కి సంబంధించిన ముడి పదార్థాలపై తప్పకుండా డేట్ లేబుల్ వేయవలసిందిగా చెప్పడం జరిగింది అని తెలిపారు.

# ముంపు ప్రాంతాలలో కాలువలు నిర్మించాలి

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట లోని వరద ముంపు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, రామన్నపల్లె, కృష్ణ కాలనీలోని ప్రజలు వర్షాకాలం వరద ముప్పుతో బతకాల్సిన దుస్థితి నెలకొంది అని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు విమర్శించారు, గత ఇరవై సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా పరిస్థితిలో మార్పు లేదని వరద ముంపు ప్రాంతాల్లో వరద ముంపు తగ్గించడానికి, కొత్తగా కాలువలు నిర్మించాలని వినతి పత్రం అందజేసిన కమిషనర్ స్పందించకపోవడంతో జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి మున్సిపల్ ఆఫీస్ ముట్టడించి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు ప్రజల సమస్యలపై ప్రభుత్వ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు





చేశారు, ఈసందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గెలిచిన దగ్గరినుండి నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, కనీసం తన ఎమ్మెల్యే నిధులు నుంచి కూడా ఒక పైసా కూడా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు. రెండు ఆర్థిక సంవత్సరాల పన్ను వసూలు ముందుగానే ప్రజల ముక్కు పిండి వసూలు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంటకు ప్రభుత్వం నుండి ప్రశంస పత్రంతో పాటు పారితోషికంగా మూడు కోట్ల రూపాయలను మున్సిపాలిటీకి ఇచ్చిందని, ఆ నిధులు వరద ముంపు ప్రాంతాల్లో కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, లేనియెడల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలు, నాయకులు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రమా రెడ్డి, కోరే రవి, అప్పం మధు, బచ్చు శివ కుమార్, వేముల జగన్, మాజీ కౌన్సిలర్ తుడి రవిచందర్, కనుమల్ల లక్కి, కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, రామ స్వామి, రాజేష్, రాకేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, మేడిపల్లి మహేష్, బోనగిరి ప్రణీత్, కొలకాని అరవింద్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో భూ పోరాటాలు చేద్దాం

**సూర్య తిమ్మాపూర్**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తోలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ మాతంగి శంకర్, కార్యదర్శి కామ్రేడ్ సుంకరి సంపత్‌లు పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో గురువారం ఏర్పాటుచేసిన దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సభలో ఆయన ప్రతిమకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ సురేష్ ,ఎల్లపెల్లి శ్రీనివాస్,తక్కటి శ్రీనివాస్ రెడ్డి, దోనపాటి కోమల్ రెడ్డి, మాతంగి రాజయ్య, పురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భగవతి, ఆర్విన్ ట్రీలో డిజిటల్ క్యాబినెట్ ఎన్నికల సందడి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలో పాఠశాల స్థాయి ఎన్నికలలో మొట్టమొదటిసారిగా డిజిటల్ విధానంలో ఎన్నికలను స్థానిక భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో ప్రత్యక్షంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్‌ను, పరోక్షంగా టీమ్ లీడర్స్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల కార్యక్రమంలో బ్యాలెట్ పేపరు, ఐవియంలకు బదులుగా ఆన్ లైన్ ఓటింగు పద్ధతి ద్వారా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ విధానము ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో కొత్తది. పాఠశాల కో-ఆర్డినేటర్ ప్రయోగాత్మకంగా రెండు రోజుల ముందు నుండే విద్యార్థులకు ఆన్ లైన్ ఓటుపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భగవతి, ఆర్విన్ ట్రీ విద్యాసంస్థల చైర్మన్ బి.రమణ రావు మొదటి ఓటు హక్కును వినియోగించుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాల చైర్మన్ బి.రమణ రావు మాట్లాడుతూ ఓటు పట్ల, ఓటు వేసే విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్య విధి విధానాలను వివరించారు.ఎవరికి వారే తమ రహస్య ఓటు విధానం ద్వారా నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. తదుపరి ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## చల్ల హరి శంకర్‌ను సన్మానించిన జ్యోతి నగర్ మున్నూరు కాపు సంఘం

**సూర్య కరీంనగర్**



ఇటీవల జరిగిన మున్నూరు కాపు రాష్ట్ర ఎన్నికలలో ఏకగ్రీవంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకమైన చల్ల హరి శంకర్‌ని జ్యోతి నగర్ మున్నూరు కాపు సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొత్త అనిల్ కుమార్, దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చల్ల హరి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రమంతా ఒకే కులం ఒకే సంఘం అనే నినాదంతో ముందుకు వెళుతూ మున్నూరు కాపుల ఐక్యతను చాటాలని... అలా ఐక్యత ఉన్నప్పుడే రాజ్యాధికారం మన సొంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంలోనే జ్యోతినగర్ మున్నూరు కాపు సంఘ సభ్యులను అభినందిస్తూ ప్రభుత్వం ద్వారా సంఘ భవనానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దూలూరు జగన్మోహన్ రావు,నరాల హరికృష్ణ, నరెడ్ల గోపి, కొట్టె శ్రీనివాస్,అద్దంకి మహేందర్,మిడిదొడ్డి నవీన్ కుమార్,గుమ్మడి శ్రీనివాస్, రాచమల్ల రాజు,మాదాసు సంజీవ్,చింటూ,ఆదర్శ్,రాజ్ కుమార్, జిలోజి శ్రీనివాస్, లింగమూర్తితోపాటు మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.

## నరేంద్ర విద్యాలయంలో విద్యార్థుల మెహందీ సంబరాలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయం హైస్కూల్లో పాఠశాల విద్యార్థులు మెహందీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులంతా మెహంది పెట్టుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జి రాజేశం మాట్లాడుతూ ఆషాడ మాసంలో వర్షాలు ఒక్కసారిగా పడి శరీరంలో ఉన్న వేడి బయటికి రావడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని ఈ మెహందీ వల్ల ఉపశమనం కలిగిస్తుంది అన్నారు. వేసవికాలం పోయి న శరీరంలోని వేడి తగ్గించడానికి మెహందీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆషాడ మాసం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. మెహందీ వల్ల చేతులకు ఉన్న క్రిములు కూడా నశిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సహకారం' పై విద్యార్థులకు అవగాహన...

**సూర్య జమ్మికుంట**



భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ 4వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు సహకార వ్యవస్థ పరిచయం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025 అవగాహన కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొన గంటి సంపత్ తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వీరితో పాటు ఎంఈవో హేమలత,ఆఫీసర్ ప్రసన్న,సింగిల్ విండో డైరెక్టర్ లింగయ్య,సీఈవో రవి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు కాటమయ్య రక్ష మోకుల కిట్టు అందజేత

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని మల్కాపూర్‌లో గౌడ కులస్తులకు ఎలక్ట్రానిక్ కాటమయ్య రక్ష మోకులు కిట్టు తెలంగాణ టాడి టవర్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు అంజన్



కుమార్, కాని స్టేబుల్ శ్రీలత ఆధ్వర్యంలో గౌడ కులస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కాసారాం గణేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఇంత అధ్వాన్నంగా రోడ్డుంటే ఏం చేస్తున్నారు?

- బావూపేట రహదారిపై మోకాళ్ల లోతు నీటి నిల్వ
- కరీంనగర్ సిరిసిల్ల వెళ్లే ప్రయాణీకుల తీవ్ర అవస్థలు
- అటుగా వెళుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ రోడ్డు దుస్థితిపై ఆరా
- వెంటనే జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి కేంద్ర మంత్రి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అధికారిక కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ నుండి సిరిసిల్ల జిల్లాకు వెళుతున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గమధ్యలో బావూపేట రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లుండటాన్ని చూసి బండి దిగారు. ఆ నీటిలో ప్రయాణం చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్న వాహనదారులను, ప్రయాణీకులను చూశారు. కేంద్ర మంత్రి ఆగడంతో స్థానికులు ఆయన వద్దకు రావడంతో ఈ నీళ్లు ఎప్పటి నుండి ఉన్నాయి? అధికారుల దృష్టికి తీసుకురాలేదా? అని అడిగారు. గత 15 రోజులుగా రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉన్నాయని, అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదని స్థానికులు వాపోయారు. ఈ నీటిలో ప్రయాణం చేయడంవల్ల భారీగా ట్రాఫిక్





జాం అవుతోందని, వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. నిన్ననే మూడు ఆటోలు బోల్తా పడ్డాయని, అందులో ప్రయాణిస్తున్న వారు గాయాలతో బయటపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంచెం వాన కురిసినా ఈ రహదారిపై మోకాళ్ల లోతు నీళ్లు నిల్వ ఉంటున్నాయని చెప్పారు. ఇంత జరుగుతున్నా తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని, స్థానిక నేతలు అధికారులపై ఎందుకు ఒత్తిడి తేలేదని అసహనం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే ఆర్ అండ్ బి ఉన్నతాధికారులకు ఫోన్ చేసి ప్రజలు ఇంతగా ఇబ్బంది పడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తగిన నిధులు లేవని జవాబివ్వడంతో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసి తక్షణమే బావూపేట రహదారిని బాగు చేయాలని, ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ మేరకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

# ఆరు నెలలకోసారి మహిళలకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

- స్వయం సహాయక సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరాలి
- పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీలో చేర్పించాలి
- "శుక్రవారం సభ"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి మహిళ ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య మహిళ కార్యక్రమం లో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం రేణికుంట రైతు వేదికలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనవద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలకు సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి సిజేరియన్ చేయించుకోవద్దని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగిన వారు తోటి మహిళలకు అక్కడ ఉన్న సౌకర్యాల గురించి వివరించాలని సూచించారు. శుక్రవారం సభకు ముందు చాలామంది గర్భిణీలకు హిమోగ్లోబిన్ పరీక్ష గురించి కూడా తెలియదని అన్నారు. ప్రస్తుతం గర్భిణీలు తాము ఏ పరీక్ష చేయించుకోవాలో ఏ ఆహారం తీసుకోవాలో శుక్రవారం సభలో తెలుసుకుంటున్నారని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు చదువుకోవాల్సిన అవసరం ఉందని, చదువు మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ స్కూల్లో చేరి పదవ తరగతి ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు. రేణికుంట గ్రామస్తులంతా తమ పిల్లలను అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. శుక్రవారం సభ ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. పోషకాహారం స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.





**- ప్రాథమిక పాఠశాల సందర్శన**

రేణికుంటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ రెండవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మమేకమయ్యారు. వారితో ముచ్చటిస్తూ ఇంగ్లీషు పాఠాలను చదివించారు. చదవడంలో మెళకువలను నేర్పిస్తూ వారితో పాటు పాఠం చదివారు. ప్రాథమిక విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పూర్వ ప్రాథమిక విద్య జూలై నెల సిలబస్ ను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించి అవసరమైతే అంగన్వాడీ కేంద్రం సేవలకు వినియోగించుకోవాలని సూచించారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళి అర్పించిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ రోశయ్య సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవలో నిమగ్నమై చేసిన దేశసేవ, పరిపాలనా పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని కొనియాడారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు ఆయన నిలయంగా నిలిచారని, ప్రజల పట్ల ఆయన సేవాతత్వం ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని పేర్కొన్నారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రిగా కొంత కాలం సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్‌గా పని చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, బీసీ సంక్షేమ అధికారి జి సునీత, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి రవి, పి డి డి ఆర్ డిఏ రఘువరన్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా రోశయ్య జయంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రోశయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. దేశ చరిత్రలో ఏడుసార్లు వరుసగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి హెూదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన రోశయ్య తమిళనాడు గవర్నర్‌గా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గొప్ప సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాం బాబు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వన మహెూత్సవాన్ని విజయవంతం చేయండి

- కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వన మహెూత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్ర వారం నాడు జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఏక్ పెడ్ మా కే నామ్' (మన తల్లి పేరిట ఒక మొక్క నాటుదాం) కార్యక్రమాన్ని జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కలెక్టర్ ప్రారంభించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని సహకార సంఘాల పరిధిలో శుక్రవారం నాడు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జగిత్యాల పాక్స్ లో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ భాగస్వామ్యం కావడం ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి .హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఒకే రోజు 2500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సహకార సంఘాల పరిధిలోని అన్ని కార్యాలయాలు, గోదాముల పరిధిలో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొక్కల సంరక్షణను జియో ట్యాగింగ్ ద్వారా పరి వేక్షిస్తామన్నారు. కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, అర్బన్ తహశీల్దార్ రామ్ మోహన్,ప్యాక్ జగిత్యాల అధ్యక్షుడు పత్తి మహిపాల్ రెడ్డి, కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు సహకార శాఖ అధికారులు సాయి కుమార్, సుజాత జగిత్యాల పీఏసీఎస్ కార్యదర్శి వేణు జగిత్యాల అర్బన్ మండల వ్యవసాయ అధికారి వినీల పాల్గొన్నారు.



### అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన

# జేఏసీ నాయకులకు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లోని టీఎన్జీవో సంఘ భవనంలో అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వయోపరిమితి సడలింపు, వేసవి సెలవుల అమలుకు కృషి చేసిన రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావులకు అంగన్వాడీ టీచర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా నాయకులు లలిత మేరీ, స్వరూప, లక్ష్మి, భాగ్యలత, కృష్ణవేణి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అలాగే మున్సిపల్ ఉద్యోగుల జీపీఎఫ్ / ఈపీఎఫ్ నంబర్ల కేటాయింపు విషయమై మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు నరసయ్య వినతిపత్రం అందజేశారు. వినతులపై జేఏసీ చైర్మన్ స్పందించి తగిన చర్యలు తీసుకుంటానన్నారు. మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో నిన్న జరిగిన సంఘటన తీవ్ర అభ్యంతరకరం. లైసెన్స్ హమాలీలకు ప్రభుత్వం అందించే డ్రెస్సుల పంపిణీ కార్యక్రమంలో, లైసెన్స్ లేని వ్యక్తులకు కూడా డ్రెస్సులు ఇవ్వాలన్న వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ఒత్తిడిని నియమాలు విరుద్ధమని తెలియజేయడమే కారణంగా, మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి భాస్కర్ పై ఆయన విచక్షణ రహితంగా దాడి చేయడం ఖండించదగిన చర్య. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన టీఎన్జీవో రాష్ట్ర కేంద్ర సంఘం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మార్కెట్ కమిటీలలో బోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని నిర్ణయించింది...అలాగే, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు వైస్ చైర్మన్ విజయ్ కుమార్‌ను పదవి నుండి తొలగించాలి అని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది. మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ, సంచాలకులకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు...తగిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధం అనే హెచ్చరిక కూడా వెల్లడించారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, కేంద్ర సంఘ నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మల్క రాజేశ్వరరావు హసీనా రమణ నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,ప్రజా నాయకుడైన కొణిజేటి రోశయ్య జయంతి సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియా జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య గారు ముఖ్య అతిథిగా హాజరై రోశయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు %డ% ఎస్ఓ టు జీఎం ఏ.రాముడు, డిజిఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, సివిల్ డివైఎస్ఇ వినయ్ సాగర్, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, డివైపిఎంలు వేణు గోపాల్, వంశీధర్ మరియు ఐటి ప్రోగ్రామర్ అశ్వని మరియు ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ శ్రీ కొణిజేటి రోశయ్య గారి 92 వ జయంతి వేడుకలను ఆర్జీ-3 %డ% ఎపిఎ ఏరియాలో నిర్వహించడం జరిగి ంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ నరేంద్ర సుధాకరరావు గారు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 15వ ముఖ్యమంత్రిగా పనిచేశారని, ఉమ్మడి రాష్ట్రానికి 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత దక్కించు కున్నారని, ఆయన సుమారు 55 సంవత్సరాలు క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉండి వివాద రహితుడిగా పేరు పొందారని, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత గవర్నర్ గా వారు సేవలందించారని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మనందరం మంచి బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి గ్రంధి శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఎస్ఓటుజియం లు యం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాదరావు, సివిల్ డీజీయం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్ తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ డివిజన్ లో జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, మందమర్రి ఏరియాలో జీఎం జి దేవేందర్, భూపాలపల్లిలో జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డిలు ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




# సహకార వ్యవస్థ ద్వారా శ్రేష్ఠమైన ప్రపంచ నిర్మాణం

### - ప్యాక్స్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి

**సూర్య,చొప్పదండి**

ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా గుర్తించిన నేపథ్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి, కరీంనగర్ జిల్లా సహకార శాఖ వారి ఆధ్వర్యంలో శ్రేష్టమైన ప్రపంచ నిర్మాణానికి సహకార సంఘాల ఆవశ్యకత అనే అంశం పై జడ్పి గర్ల్స్ హై స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెలుమ మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ 2025 సంవత్సరంలో సహకార సంవత్సరంగా గుర్తించినందున సహకార సంఘాల యొక్క ప్రాముఖ్యతను,వాటి అవసరాన్ని ఈ సమావేశాల ద్వారా రైతులకు అవగాహన కల్పించవచ్చని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. చొప్పదండి సహకార సంఘం ద్వారా రైతులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పించామన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రం ప్రారంభించామని , ఇందులో ఔషధాలు అత్యంత తక్కువ ధరకే దొరుకుతాయని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహకార అధికారిని జమున మాట్లాడుతూ ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో సహకార సంఘాలు ఏర్పడ్డాయని వీటి ద్వారానే రైతులు ఆర్థికంగా బలపడ్డారని తెలిపారు. ప్రతి మండలానికి ఒకటి నుండి మూడు సహకార సంఘాలు ఉన్నాయని అన్ని సహకార సంఘాలు రైతులకు కావలసిన ఎరువులు, రుణాలు సకాలంలో అందిస్తున్నందున రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారిందని తెలిపారు. సహకార సంఘాల పాలక వర్గాలు, సిబ్బంది సహకార సూత్రాలను విలువలను పాటిస్తూ సంఘాలను మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ముద్ద మహేష్ గౌడ్,స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంఘ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## రెస్క్యూ సేవలో ఇక మహిళ అండర్ మేనేజర్‌లు

### - మహిళా రెస్క్యూ శిక్షణ ముగింపు

### - జీఎం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి రెస్క్యూ సేవలో ఇక మహిళ అండర్ మేనేజర్ లు పాల్గొంటారని రెస్క్యూ జనరల్ మేనేజర్ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్ నందు ఇనిషియల్ రెస్క్యూ లో రెండు వారాల శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు సర్టిఫికెట్స్, డ్రెస్స్ కోడ్ అందించే కార్యక్రమము శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమనికి రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సర్టిఫికెట్స్ అందజేశారు. మొట్టమొదటిసారిగా సింగరేణిలో పని చేస్తున్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు రెస్క్యూ లో శిక్షణ అందించడం జరిగిందని రెస్క్యూ జీఎం కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలిగే నైపుణ్యం పెంపొందించుకోని విధినిర్వహణలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ సూపరింటెండెంట్ గంటా. రాజేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ తిరుపతి, మూర్తి, ట్రైనర్స్ జక్కుల.కిషన్ రావు, రెస్క్యూ సిబ్బంది, శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి భూముల ఎంజాయ్మెంట్ సర్వే అడ్డుకున్న రైతులు

### - ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోకుండా సర్వేకి ఎలా వస్తారు

### - ప్రశ్నించిన రైతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామశివారులోని రామగిరి ఖిల్లా ప్రాంతంలోని మేడిపల్లి శివారులోని భూముల ఎంజాయ్మెంట్ సర్వే కోసం రెవెన్యూ అధికారులు శుక్రవారం రాగ గ్రామ ప్రజలు, రైతులు అడ్డుకున్నారు. గత 3 నెలల క్రితం భూములు ఇవ్వమని తేల్చి చెప్పిన రైతులు అడ్డుకున్న విషయం విధితమే. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మేడిపల్లి శివారులోని భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడానికి నోటీసులు విడుదల చేయడం జరిగింది. ఈ విషయంపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఫీల్డ్ మీదికి వచ్చిన రెవెన్యూ అధికారులను గ్రామ రైతులందరూ కలిసి అడ్డుకున్నారు. ఈ సర్వే చేసేందుకు రైతులందరూ నిరాకరించారు. ఈ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులతో తన గోడు వెళ్లబుచ్చుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా మీరు ఎన్ని సార్లు వచ్చిన అడ్డుకుంటామన్నారు. దీంతో అక్కడికి వచ్చిన ఆర్.ఐ కే.మహేష్, మండల సర్వేయరు నాగండ్ల. రాధిక లను అడ్డుకున్నారు. తమ పై అధికారులతో ఈ విషయంపై చర్చించి అధికారుల సూచన మేరకు అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది. ఈ సందర్భంలో రైతులు, గ్రామస్థులు కొండు లక్ష్మణ్, భద్రపు కృష్ణమూర్తి, మధుకర్, మండలి శంకర్,భరత్, సల్పాల చింటూ లక్ష్మణ్,చీదురాల శివ పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య చరిత్ర పాఠ్యపుస్తకాలలో చేర్చాలి..

**సూర్య మెట్‌పల్లి:-**

తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని. ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని. పలు వురు ప్రముఖులు అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 79 వర్ధంతి సందంర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారిపై గల దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్. గంగసాగర్, తుల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, కురుమ సంఘం గౌరవ అధ్యక్షుడు కోట రమేష్, సంఘ అధ్యక్షులు కోట నడిపి సాయన్న,కోరే గంగాధర్, కోట మహేష్. కోట సురేష్. మల్లేష్, కోరే రమేష్,నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు, ఇల్లెందుల శ్రీనివాస్, మగ్గిడి వెంకట నరసయ్య, యామ రాజయ్య, కోట శ్రీనివాస్, కోరే రమేష్ , కోట చిన్న నర్సింలు, కోట శివయ్య, కోట కుమార్,గడ్డం చిన్న మల్లేష్,ఎల్లయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు .



సూర్య



# సింగరేణి మైనింగ్ భూగర్భ జలాల పెంపుదలకు 'నీటి బిందువు-జలసింధువు'

## - ఓసీపీ గనుల సమీప భూములకు సాగునీరు సరఫరా
## - మూతపడిన గనుల భవంతులలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు
## - అంతర్జాతీయ మైనింగ్ సదస్సులో సీ&ఎండీ ఎన్. బలరామ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ తన బొగ్గు తవ్వకాలను పర్యావరణానికి నష్టం కలగకుండా, సమీప ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా నిర్వహిస్తోందని, సంస్థ అభివృద్ధితో పాటు స్థానిక ప్రజల, సమీప ప్రాంతాల అభివృద్ధికి కూడా పెద్దపీట వేస్తోందని సింగరేణి సంస్థ ఛైర్మన్%ఽ%ఎండీ నునవాత్. బలరామ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లో వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ మైన్ క్లోజర్ పద్ధతుల ద్వారా పర్యావరణహిత, బాధ్యతాయుత మైనింగ్ అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన సింగరేణి తరఫున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంస్థ అవలంబిస్తున్న విధానాలను వివరించారు. సింగరేణి సంస్థ పర్యావరణకు హాని కల్పించని సర్ఫేస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్, డ్రాగ్ లైన్, కంటిన్యూయస్ మైనర్, లాంగ్ వాల్ వంటి మైనింగ్ టెక్నాలజీలని వినియోగిస్తుందని, నిబంధనల ప్రకారం మొక్కలు నాటుతూ వనాలుగా పెంచుతోందన్నారు ఇప్పటికే 7 కోట్ల 76 లక్షల మొక్కలను నాటడం జరిగింది అన్నారు. బొగ్గు గనుల ప్రారంభం నుండి మూసివేత వరకు, ఆ తదుపరి కూడా మైన్ క్లోజర్ ప్లాన్ లను నిబంధనల ప్రకారం తు.చ తప్పకుండా అమలు జరుపుతున్నామని, యథాస్థితి పర్యావరణ పరిస్థితులకు, సమీప గ్రామాల అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ నుంచి వచ్చే సుమారు 1,205 లక్షల కిలో లీటర్ల నీటిలో కంపెనీ అవసరాలు పోగా మిగిలిన 820 లక్షల కిలో లీటర్ల నీటిని స్థానిక ప్రజల అవసరాల కోసం



వినియోగించడం జరుగుతుందని, వీటిలో 465 లక్షల కిలో లీటర్ల నీటిని సమీపంలోని చెరువులు, కుంటలలోకి పంపించడం జరుగుతుందని మిగిలిన 330 లక్షల కిలో లీటర్ల నీటితో స్థానికులు తమ పంట పొలాలను సాగు చేస్తున్నారని తెలిపారు. మొత్తం మీద సింగరేణి సంస్థ అందించే నీటితో 13,625 ఎకరాలలో సేద్యం జరుగుతుందన్నారు. అలాగే భూగర్భ జలాల పెంపుదల కోసం నీటి బిందువు-జల సింధువు అనే కార్యక్రమాన్ని చేపట్టి 62 కొత్త చెరువులను నిర్మించడం జరిగిందని, 45 పాత చెరువుల్లో పూడిక తొలగింపు చేపట్టామన్నారు. పాత గనులకు సంబంధించిన భవనాలలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లను ప్రారంభించడం జరిగిందన్నారు. మూసివేసిన ఓపెన్ కాస్ట్ గనుల నీటి సంపులలో నీటి నిల్వను కొనసాగించడం ద్వారా సమీప ప్రాంతాలలో భూగర్భ జలాల పెంపుదల సాధ్యమైందన్నారు. సమీప గ్రామాల నిరుద్యోగ యువతకు, మహిళలకు అనేక రకాల ఉపాధి అవకాశ శిక్షణలు ఉచితంగా అందించడం జరుగుతుందని, అలాగే ప్రతీ నెల సమీప గ్రామాల్లో ఉచిత మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సింగరేణిలోని ఖాళీ ప్రదేశాల్లో ఇప్పటికే 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, రెండవ దశ ప్లాంట్లు పూర్తయిన తర్వాత సింగరేణి సంస్థ నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా గుర్తింపు పొందనున్నదని పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ డంప్ ల మీద కూడా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గనులకు సమీపంలోని గ్రామాలలో వ్యవసాయ అభివృద్ధి కోసం 20 వ్యవసాయ చెరువుల్లో పూడిక తొలగించడం జరిగిందని, సింగరేణి చేపట్టే భారీ ప్లాంటేషన్ పనులు మరియు ఇతర ఔట్ సోర్సింగ్ పనుల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. మొత్తం మీద సింగరేణి సంస్థ పర్యావరణానికి కట్టుబడి, స్థానిక ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అనేక కార్యక్రమాలను చేపట్టిందని వీటిని ఇకపై కూడా కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి- 1 ఓపెన్ కాస్ట్ మూసివేసిన తర్వాత చేపట్టిన పర్యావరణ చర్యలపై ఒక లఘు డాక్యుమెంటరీ చిత్రాన్ని కూడా ప్రదర్శించారు. సింగరేణితో పాటు కోల్ ఇండియా నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ వారు , టాటా స్టీల్ కంపెనీ, వేదాంత, హిందాల్కో, ఎన్ఎండిసి వంటి ఇతర సంస్థలు, కొన్ని విదేశీ సంస్థలు తాము చేపడుతున్న మైన్ క్లోజర్ ప్లాన్ లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సదస్సులో ఛైర్మన్ తో పాటు సింగరేణి తరఫున డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ) కొప్పుల.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని పాల్గొన్నారు.

# ఎలాబోతారంలో స్వచ్ఛతపై సర్వే

**సూర్య కరీంనగర్**



గ్రామాలన్నీ స్వచ్ఛంగా విలసిల్లాలనే సంకల్పంతో స్వచ్ఛ సర్వేక్షణ్-2025లో భాగంగా పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగు పరిచేందుకు గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వ సర్వే బృందం.. ఆధ్వర్యంలో 'ఆకా డమీ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్' అనే సంస్థ నుంచి శుక్రవారం కరీంనగర్ మండలంలోని ఎలాబోతారం లో ప్రతినిధులు పర్యవేక్షణకు వచ్చారు. చెత్త సేకరణ తీరు, పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వ సంస్థల పనితీరు తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్డు లో ఎరువుల తయారీ, ప్లాస్టిక్ వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, శుద్ధ మైన తాగునీటి సరఫరా, పచ్చదనం, ప్రభుత్వ సంస్థలు,పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాల్లో పారిశుధ్య పరిస్థితి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాల అమలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్కులు కేటాయిస్తూ సర్వే నిర్వహించారు. గ్రామంలో 16 నివాస గృహాలను సందర్శించి వారి అభిప్రాయాలను క్రోడీకరించి పరిశీలించారు. అంతకుముందు అకడమీక్ ఆఫ్ మేనేజ్ మెంట్ సూపర్ వైజర్లు సురేష్, మధుకర్ రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్స్ రాణి, రజిత, అనూష, శిరీష లు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిశారు. పారిశుద్ధ్య నిర్వహణ, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో DRDO శ్రీధర్, DPO జగదీశ్వర్, SBM జిల్లా కో ఆర్డినేటర్స్ రమేష్, వేణు, మండల పంచాయతి అధికారి జగన్ మోహన్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి M కిరణ్ కుమార్, మహేందర్ రావు, వెంకటేశ్వర్, మహేందర్, రామ, కిషోర్, ఫారుక్, ANM, అంగన్వాడీ టీచర్స్,ఉపాధ్యాయులు, GP సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

## - సిపిఐ శ్రేణులకు చాడ వెంకటరెడ్డి పిలుపు.

**సూర్య కరీంనగర్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్ అధ్యక్షతన జరిగినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సర్పంచు, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిపిఐ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, ప్రజల మధ్య ఉండి పని చేసినప్పుడే గుర్తింపు ఉంటుందని, సిపిఐ నుండి ప్రజా ప్రతినిధులు ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుం దన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పోనగంటి కేదారి,కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, అందె స్వామి,గూడెం లక్ష్మీ , కసిరెడ్డి సురేందర్ రెడ్డి,టేకుమల్ల సమ్మయ్య,బత్తుల బాబు,నాగెల్లి లక్ష్మారెడ్డి,పిట్టల సమ్మయ్య, కిన్నెర మల్లవ్వ తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.




# భారీ ర్యాలీతో... హైదరాబాద్ సభకు తరలి వెళ్లిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



హైదరాబాద్ లో శుక్రవారం జరిగిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే హాజరయ్యే బహిరంగ సభకు కరీంనగర్ నుంచి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు భారీ ర్యాలీతో తరలి వెళ్లారు. కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయం వద్ద హైదరాబాద్ కు వెళ్ళే వాహనాల శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు.. 200 వాహనాలతో కాన్వాయ్ గా.. వందలాది మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ కార్పొరేటర్లతో కలిసి కరీంనగర్లో భారీ ర్యాలీ మధ్య ప్రజలకు అభివాదం చేసుకుంటూ రాజేందర్ రావు హైదరాబాద్ కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, డివిజన్, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖర్గే మీటింగుకు భారీ వాహన శ్రేణితో తరలిపోయిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



మల్లిఖార్జున ఖర్గే బహిరంగ సభకు సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ వాహన శ్రేణితో నగరంలో ర్యాలీ నిర్వహించి హైదరాబాద్ బయల్దేరి వెళ్లారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు మండల డివిజన్ల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొనే ఈ సమావేశంలో గ్రామ స్థాయి వరకు అధ్యక్షులు పాల్గొని ముఖ్య నాయకుల సందేశాలు విని నూతన ఉత్తేజంతో పార్టీ ప్రతిష్ఠతకు కృషి చేస్తారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.




# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలు..

**సూర్య మెట్‌పల్లి:-**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ దివంగత నేత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎల్మీ రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారా యణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, వాసవి దేవాలయం అధ్యక్షుడు చాడ సురేష్,విద్యా కమిటి అధ్యక్షడు పడిగల శ్రీనివాస్, సంస్కృత కమిటీ అధ్యక్షుడు చింత లవ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదుకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య, ఇల్లందకుంట**




హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ సమావేశానికి తరలి వెళ్లారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరై దిశా నిర్దేశం చేయనున్నార న్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశ ప్రజలు హక్కులు కోల్పోతు న్నారని, బీజేపీ చెర నుంచి విముక్తి కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తోంద న్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యమాన్ని తీసుకొని గ్రామ గ్రామానా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు ముందుకు పోతు న్నామన్నారు. ఈ సమావేశానికి ఇల్లందకుంట మండల గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# సమన్వయంతో పనిచేస్తే స్వచ్ఛ హుజురాబాద్ సాధ్యం

**- జాయింట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్:**
హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని అధికారులు, ప్రజలు, కార్మికులు సమన్వయంతో కార్యక్రమాలు చేస్తుండడం అభినందనీయమని, అందరూ కలిసి పనిచేస్తే స్వచ్ఛ హుజురాబాద్ సాధ్యమని సిడిఎంఎ జాయింట్ డైరెక్టర్ బొనగిరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని 12వ, 13వ వార్డులోని కరీంనగర్ ప్రధాన రహదారి వెంట ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంను ఆయన పరిశీలించారు. హుజురాబాద్ నుండి కరీంనగర్ ప్రధాన రహదారి వెంట ఉన్న మల్టీ లేయర్ ప్లాంటేషన్ పనులను, రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి మొక్కలను, చెత్తా చెదారమును జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలె బాలుర పాఠశాలలో విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని పిల్లలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడటం వల్ల సమాజానికి జరిగే దుష్పరిణామాలను వివరించి వాటిని ఎదుర్కోవడానికి పిల్లలు తమ వంతు ఏం



చేయాలో కమిషనర్ సమ్మయ్య వారికి వివరించారు.

**- పొడి చెత్త సేకరణ కేంద్రం పరిశీలన....**
హుజురాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో మొదటి, మూడవ శుక్రవారంలలో నిర్వహిస్తున్న పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. కాగా శుక్రవారం 70 కిలోల పొడి చెత్త సేకరణ జరగడం పట్ల ఆయన సిబ్బందిని అభినందించారు. 23వ వార్డు లో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందితో కలిసి మోఖా పై ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండుటకు గాను అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వచ్చే వ్యాధుల గురించి జాగ్రత్తల గురించి వివరించారు. కొత్తపల్లిలోని అంగన్ వాడి కేంద్రమును సందర్శించి, కేంద్రములోని చిన్నారులతో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయించారు. ఇప్పల నర్సింగాపూర్ లోని మహిళలు నాటిన 200 మొక్కలను పరిశీలించి, వాటి సంరక్షణ చేయుచున్న సిబ్బందిని అభినందించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు నిర్వహించే ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై మున్సిపల్ అభివృద్ధి కోసం జరుగుతున్న పనులను, 100 రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని గురించి అడిగి తెలుసుకుని కార్యక్రమాలు సక్రమంగా జరగడం పట్ల బాధ్యతగా చేస్తున్న కమిషనర్ ను, సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి, బస్తీ దవఖాన డాక్టర్ జరీనా, మేనేజర్ భూపాల్ రెడ్డి, జె. శ్రీకాంత్, రషీద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిందే

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



పేద ప్రజల కుటుంబాలతో ఆటలు ఆడుకోవడమేనా రేవంత్ సర్కారు లక్ష్యం అని, పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిందే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. వీణవంక మండల కేంద్రంలో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ రద్దు చేసిన లబ్దిదారు మారం లక్ష్మి ఇంటికెళ్ళి పరామర్శించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్లు అన్ని బోగస్ అని, ఇరవై ఏండ్ల కిందట ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు పొదినట్లు, సిమెంట్ బస్తాలు తీసుకుంది అనే కారణంతో ప్రొసిడింగ్ రద్దు చేసినట్లు ముందే ఇల్లు ఇవ్వకుంటే ఉన్న ఇల్లు కూలగొట్టేది కాదు కదా అని, కూలగొట్టినంక వచ్చిన ఇండ్లు రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని, రద్దు చేసిన వారికి తిరిగి ఇండ్లు ఇవ్వాలని, పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో నిర్మించిన ఇండ్లకు ఇప్పటి వరకు బిల్లులు రాలేదని, బిల్లులు త్వరగా మంజూరు చేయాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పేద దళితులకు దళిత బంధు వచ్చిందని కారణంతో ఇల్లు ఇవ్వడం లేదని, వారికి కూడా ఇల్లు కేటాయించాలని, రేవంత్ సర్కార్ లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎరువుల బస్తాల కోసం చెప్పులు లైన్ లో పెట్టి నిలుచుంటున్నారని, మార్పు అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ములుగు లో ప్రశ్నించిన యువకుడిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, దెబ్బలకు తాళలేక ఆయువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని, యువకుని చావుకు కారణం మంత్రి సీతక్కేనని, సీతక్క పై మర్డర్ కేసు నమోదు చేయాలని అన్నారు. అధికారులు ఎవరూ ఓవరాక్షన్ చేయొద్దని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బాలకిషన్ రావు, మాజీ జెడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి లతా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నీల కుమార్, మాజీ ఉప సర్పంచ్ రాజ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి మహేష్, కాసర్ల సుధాకర్, యాసీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య.

**సూర్య.ఇల్లంతకుంట.**
మండలం లోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన ఎగుర్ల ఐశ్వర్య 22 అనే వివాహిత అప్పుల బాధతో జీవితం మీద విరక్తి చెందిఈ నెల 2 న తన ఇంటిలో గడ్డి మందు సేవించిగా చికిత్స కొరకు కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిందని ఎస్సై సిరిసిల్ల అశోక్ శుక్రవారం తెలిపారు.మృతురాలికి 17 నెలల అబ్బాయి వున్నాడని, మృతురాలి తండ్రి పోశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య మల్లాపూర్**



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహశీల్దార్ గుగ్గిళ్ల రమేష్ తెలిపారు. మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో శుక్రవారం అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నా రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రిటైర్డ్ హెడ్ఓవర్ మెన్ కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని జూన్ 30న రిటైర్డ్ అయిన పదవ గని హెడ్ ఓవర్ మెన్ రామిడి వెంకటేశ్వర్లని ఓసీపీ-2 ఓవర్ మేన్ చింతల సంతోష్, స్థానిక నాయకుడు భోగే సతీష్ లు శుక్రవారం చిరు సన్మానం చేశారు. శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని వారు కోరారు. శాలువా కప్పి బొకే అందించారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య, చొప్పదండి**
చొప్పదండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు చొప్పదండిలో జిల్లా అగ్నిమాపక అధికారి ఆదేశాల మేరకు చొప్పదండి అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు ఎన్ని రకాలు,ఏ విధమైన అగ్ని ప్రమాదలను ఎలా నివారణ చెయ్యాలో ప్రాక్టీకల్ గా అవగాహన కల్పించారు.అలాగే అగ్ని ప్రమాదం జరిగనా వెంటనే తీసుకోవాలిన జాగ్రత్తలు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎన్.నరేందర్, ఈ. శశికుమార్,ఎన్, నరేంధర్ కె .సతీష్, బి .శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తక్కళ్లపల్లి విద్యార్థులు

**సూర్య - కథలాపూర్**



రాష్ట్ర స్థాయి పోటీలకు తక్కల్లపల్లి గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఎంపికైనట్లు శుక్రవారం పి ఈ టి రాజేష్ తెలిపారు. రెండు రోజుల క్రితం జగిత్యాల లోని స్వామి వివేకానంద మిని స్టేడియంలో జరిగిన తెలంగాణ ట్రైయాతాలన్ అథ్లేటిక్స్ చాంపియన్షిప్ అండర్ -10 బాలికల 60 మీటర్ల విభాగంలో ఉన్నత పాఠశాల 6 వ తరగతి విద్యార్థిని పిట్టల హీమశ్రీ జిల్ల స్థాయిలో రెండవ బహుమతి, ప్రాథమిక పాఠశాల 5 వ తరగతి విద్యార్థిని గుగ్గిళ్ళ నిత్యశ్రీ జిల్లా స్థాయి లో మొదటి స్థానం లో నిలిచి ఈ నెల 6న హనుమకొండ జె ఎన్ ఎస్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరిని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు రవీందర్ , ఉపాద్యాయ బృందం అభినందించారు.

## అల్పాహార వితరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలికోట చంద్రప్రకాష్ పుట్టిన రోజు సందర్భంగా వారి యొక్క సతీమణి హరిప్రియ అల్పాహార వితరణ, స్వీట్స్ పంపిణీ నిరుపేదలకు కూలి పని చేసుకునే ప్రాంతాల్లో నివసించే వారి కుటుంబాల చిన్నారులకు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిప్రియ చకిలం స్వప్న పాల్గొనడం జరిగింది.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితంపై వ్యాసరచన పోటీలు

**- విద్యార్థులకు బహుమతుల ప్రదానం**

**.సూర్య బోయినపల్లి**



దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని కేంద్రంగా చేసుకుని బోయిన్పల్లి మండల కేంద్రంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా సంస్థ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులకు మహనీయుల జీవితం గురించి అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు స్వామి వివేకానంద, నేతాజీ, అంబేద్కర్, గాంధీ వంటి మహానేతల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి, ఆనంద్ విద్యానికేతన్ పాఠశాల చైర్మన్ బిళ్ళ ఆనందం, ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి బోయిని వేణు, సభ్యులు తాళ్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబానికి రూ. 5లక్షల చెక్కు అందజేత

**- సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు**

**సూర్య గంభీరావుపేట**
గంభీరావుపేట మండలం శ్రీ గాద గ్రామానికి చెందిన బందెల రాజయ్య18నెలల క్రితం విద్యుత్ షాక్ తో మృతి చెందగా, శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యురాలు అయిన బందెల తిరుమలవ్వకు సెస్ సంస్థ ద్వారా నష్టపరిహారం కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు అందజేశారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రావు నాయకులు బందెల సుదర్శన్ లింగన్న గారి దయాకర్ రావు మహేందర్ గౌడ్ ప్రకాష్ ఏసయ్య కిషన్ ముచ్చర్ల మల్లేశం యాదవ్ కమ్మరి రాజారాం గోగు లింగం యాదవ్ తదితరులు ఉన్నారు.



# చిట్టిల కొరకే ఆలయాల అభివృద్ధి కమిటీలు.

**- ప్రతినెల 1వ 5వ 15వ తేదీలు రాగానే చిట్టీ ల అవసరదారులు డబ్బులు కట్టడానికి నానా తిప్పలు.**

**- అభివృద్ధి పేరిట ఆలయాలకు సెటగోపం పెడుతున్న ఆలయ కమిటీ నిర్వాహకులు.**

**- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న గ్రామ అధికారులు.**

**సూర్య చందుర్తి.**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక మహాలక్ష్మి ఆలయం, షిరిడి సాయిబాబా ఆలయం, అలాగే గ్రామ శివారులో స్థానిక ధర్మసాగర్ సమీపాన దుర్గ మాత ఆలయాల అభివృద్ధి కొరకు గ్రామంలోని దాతల సహకారంతో సభ్యత్వలం నమోదు చేసుకొని డబ్బులు పోగు చేసి ఆలయ అభివృద్ధి పరుచుటకు ఈ మూడు ఆలయాలకు కమిటీలను ఏర్పరచగా అట్టి కమిటీలు సభ్యత్వ ద్వారా వచ్చిన డబ్బులను ప్రతి నెల షిర్డీ సాయి బాబా ఆలయం లో 1వ మహాలక్ష్మి అలాయంలో 5వ దుర్గ మాత ఆలయం లో 15వ తేది లలో అగ్రస్ పేరున మూడు నుంచి ఐదు శాతం వడ్డీలకు పంచుతూ ఇదే ఆసరాగా పేద అవసరదారుల నడ్డి విరుస్తున్నారని అధిక వడ్డీకి డబ్బు ఇచ్చి వారిని మరింత దిగజారేలా చేస్తున్నారని ప్రతినెలా ఆయా తేదీలు రాగానే డబ్బులు చెల్లించేవారు బెంబేలెత్తిపోతున్నారని అవి కట్టకపోతే మానవ మర్యాదలు పోతాయని వారు నానా తిప్పలు పడుతూ డబ్బులు తెచ్చి ఆరోజు డబ్బులు తెచ్చిన వారికి మర్యాదలు చేయవలసి వస్తుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆలయాల అభివృద్ధి కొరకు కమిటీలను ఏర్పాటు చేస్తే కమిటీల నిర్వాహకులు ఈ విధంగా చిట్టీల ద్వారా డబ్బును చేజిక్కించుకొని ఆలయాల అభివృద్ధికి ఏం చేస్తున్నారని గ్రామములోని వారు ఒకరికొకరు ప్రశ్నించుకుంటున్నారు. ఆలయాలపై ప్రతిరోజు సుప్రభాత సేవలు వినడం కొరకు మైక్ సౌండ్ ఏర్పాటుకు కమిటీల నుండి నిధులు తీసి ఇప్పటివరకు సుప్రభాత సేవలు గాని మైకు సౌండ్ గాని వినబడటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆలయాల కమిటీల నిర్వాహకులు ఆలయాల అభివృద్ధి కొరకు ఆదాయం సమకూర్చుతూ అభివృద్ధిలో దేవాలయాలకు సెటగోపం పెడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎంత జరిగినా గ్రామ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు నాయకులు అంటున్నారు చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక జోడాంజనేయ స్వామి దేవాలయంలో సమయాన్ని తెలిపే సౌండ్ గంటల గడియారాన్ని ఏర్పాటుకు మహాలక్ష్మి ఆలయ కమిటీ నిర్వాహకులు డబ్బులు తీసారని ఇప్పటికీ వాటిని సమకూర్చడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆలయ కమిటీఓ మాజీ చైర్మన్ పలువురు ముందు ఆరోపించారు. ఏది ఏమైనాప్పటికీ చిట్టీ ల కొరకే ఆలయ అభివృద్ధి కమిటీలని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## సామాజిక న్యాయ సమరభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కోనరావుపేట**

హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభకు కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,జిల్లా కార్యదర్శి బైరగోని నందు గౌడ్, నాలుక సత్యం, కర్రోళ్ళ భాస్కర్,మార్కెట్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, అజీమ్, నాగరాజు,నాయకులు సదానందం,రవీందర్ రెడ్డి, బాదవేని బాలరాజు,రవి గౌడ్,వినోద్, పెంతల శ్రీనివాస్,అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండల కేంద్రంలో మద్యం సేవించి వాహనాలు నడపవద్దు ఎస్సై లక్ష్మణ్ అన్నారు మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ వాహనాల తనిఖీలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు వాహనాలు నడిపేటప్పుడు తగిన వాహన పత్రాలు వెంబడ ఉంచుకోవాలని అన్నారు.

## విద్యార్థులకు ప్లేట్స్, బ్యాగులు అందించిన ఉపాధ్యాయులు

**సూర్య**



వెదురుగట్ట ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఎస్ జి టీ ఉపాధ్యాయినులు బి. భాగ్యలక్ష్మి,వి. అనిత తమ స్వంత ఖరులతో విద్యార్థులకు ఉపమోగపడే స్కూలు బ్యాగులు, ప్లేట్లు, వాటర్ బాటిల్స్, పౌచ్లు,కర్రి బౌల్స్ అందజేసారు. వీటిని ఎం ఈ ఓ పి. మోహన్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయిలు వైద్యుల రాజిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయినీలను అభినందించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని, పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యకమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ ఎందామెర అనోద్ రెడ్డి, హై స్కూల్ హెచ్ ఎం జి.జ్యోతి, సి ఆర్ పి అశోక్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరి బాలికల పాఠశాలలో శుక్రవారం హుజురాబాద్ ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది బాల, బాలికలకు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి పనులు చేయకూడదు, ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రయోగపూర్వకంగా వివరించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఫైర్ స్టేషన్ సిబ్బంది ఎలా శ్రమిస్తారు, ఎలా పని చేస్తారు అన్న విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తిరుమల, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, రాములు, ఆసియా, మారుతి, ప్రసాద్, స్వామి రావు, సదానందం, హుజురాబాద్ ఫైర్ స్టేషన్ ఫైర్ మన్ వి. సురేందర్, సందీప్, శివారెడ్డి, చంద్రశేఖర్, ఆపరేటర్ ప్రసాద్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది

**సూర్య, హుజురాబాద్**



పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని క్షయ వ్యాధిగ్రస్తులు దీనిని తప్పక పాటించాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు లు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకునిక్షయ్ పోషణ్ యోజన కార్యక్రమం కింద కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ఆరు నెలల పాటు క్షయ వ్యాధిగ్రస్తులు పూర్తిగా వైద్యులు సూచించిన మందులు వాడాలని, మద్యం ధూమపానం నకు దూరంగా ఉండాలన్నారు. మందులు వాడుతున్న సమయంలో ఆరు నెలలకు 6000 రూపాయలు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో చెల్పూర్ పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్, బస్తీ దవఖాన వైద్యాధికారి డాక్టర్ జరీనా, సి హెచ్ ఓ శ్యామ్, హెచ్ ఈ ఓ విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పీఎం పోషన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పీఎం పోషన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేస్తూ పురానిపేట పాఠశాలను సందర్శించి. అనంతరం భోజనం నిర్వహణను, వంట సరుకుల నాణ్యతను, స్టోర్ రూమ్ లో గల బియ్యం నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులకు ఖచ్చితంగా ఆదేశానుసారం మెను ప్రకారంగా, శుభ్రమైన వాతావరణంలోనే విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించినారు. పాఠశాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల చుట్టూ తిరిగి పరిసరాల శుభ్రతను పరిశీలించార. ఎనిమిదో తరగతిలోని విద్యార్థులను సాంఘిక శాస్త్రంలోని మొదటి పాఠ్యాంశాన్ని గూర్చి పలు ప్రశ్నలు వేసి రీడింగ్, రైటింగ్ లాంటి అంశాలు నేర్పించాలని విద్యార్థులకు మొదట బేసిక్స్ నేర్పిన తర్వాతనే పాఠ్యాంశాన్ని ప్రారంభించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో కలిసి భోజన సమయానికి పదో తరగతి విద్యార్థులతో కూర్చొని భోజనం చేసి విద్యార్థులను భోజన తీరు పట్ల కొన్ని విషయాలను తెలుసుకొని ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,ఇన్చార్జి డిఈఓ సత్యనారాయణ, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ మహేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్**



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరైన బహిరంగ సభకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి హాజరయ్యారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి పటిష్టం చేయాలనే ఉద్దేశంతో ఈసమావేశం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం లోని వివిధ గ్రామాల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇతర వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.

## ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

**- వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్**

**సూర్య - కథలాపూర్**



గ్రామంలోని ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి హరీష్ అన్నారు. మండలంలోని చింతకుంట గ్రామంలో శుక్రవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రెట్కతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతు సంబంధించిన ఐ డి ని పొందాలని సూచించారు. ప్రభుత్వ పథకాలకు, రైతు భరోసా,రుణమాఫీ తదితర పథకాలకు ఎ రకమైన సంబంధం లేదని అన్నారు. దీని కోసం రైతు ఆధార్ కార్డు, ఆధార్ కార్డు కు లింకు ఉన్న సెల్ ఫోన్ ను సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెట్కతులు తదితరులు ఉన్నారు

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- ఇంచార్జి ప్రిన్సిపాల్ అచ్యుత రాజ్**

**సూర్య - కథలాపూర్**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ అచ్యుత రాజ్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ జునియర్ కళాశాల ఆవరణలో తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ ను విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లు లోను కావద్దని, తమ బంగారు భవిష్యత్తు డ్రగ్స్,మాదక ద్రవ్యాలకు బలి కావద్దని పేర్కొన్నారు. మత్తు పదార్థాల సమాచారం కోసం 1908 కి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, దినేష్, సురేష్ కుమార్, రాజేష్, రజిత,మాధవి విద్యార్థులు ఉన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ తో బాధితులకు ఊరట

## - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు కొంతమేర ఊరట కలిగిస్తున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వీణవంక మండల కేంద్రంలోని పలు గ్రామాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు రూ. 14 లక్షల 88 వేల 500 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే ఆయా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను వీలైనంత తొందరగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2014 కంటే ముందు సిఎం రిలీఫ్ ఫండ్ అంటే ఎవరికి తెలిసేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ బడ్జెట్ ను పెంచారని గుర్తు చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదల వైద్య ఖర్చుల చెల్లింపులను మరింత సులభతరం



చేశారని గుర్తు చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేలాది మందికి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి చేకూరిందని అన్నారు.

### - తులం బంగారం ఏమైంది....?

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం లేదని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పారని అది ఇప్పటి వరకు అమలు కాలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ను నిలిపివేయడంతో అన్నదాతలు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రైతు భరోసా పథకం కూడా అందరికి రావడం లేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలంతా మళ్ళీ ముక్తకంఠంతో కేసిఆర్ రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే పోలీసు కేసులు పెట్టి వేధిస్తున్నారని, కేసులతో, అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ వాలా బాలకిషన్ రావు, మాజీ ఎంపిపి రేణుక - తిరుపతి రెడ్డి, మాజీ జడ్పీటిసి వనమాల సాదవ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి, వీణవంక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరు

## - బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు దేవి వంశీ కృష్ణ

**సూర్య ధర్మారం**



హలో నిరుద్యోగి....చలో హైదరాబాద్ కార్యక్రమానికి శుక్రవారం నాడు గాంధీ భవన్ ముట్టడి కి తరలివెళ్తున్నమనే నెపంతో విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు దేవి వంశీ క్రిష్ణ అన్నారు.నిరుద్యోగ సమస్యల పై గళం విప్పడమే మేము చేసిన నేరమా?ఎన్నికల ముందు నిరుద్యోగులకు అడ్డగోలుగా హామీలు ఇచ్చి తీరా అధికారం లోకి వచ్చాక నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విస్మరించడం దారుణం అని నిరుద్యోగుల పక్షాన భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున ఏబిసి సి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పర్యాటనను గాంధీ భవన్ లో ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు బాగ్నం చేసి మమ్మల్ని అరెస్ట్ చేయడం సరైనది కాదని నిరంతరం నిరుద్యోగ సమస్యలపై పోరాడుతమని ఇటువంటి అరెస్ట్ లకు భయపడబోమని ఆయన అన్నారు.



# విద్యుత్ అధికారుల పొలంబాట

**సూర్య గంగాధర**



గంగాధర మండలం ఆచంపల్లి గ్రామం సెక్షన్ పరిధిలోని గర్శకుర్తి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెక్నికల్ డీఈ కె. ఉపేందర్, గంగాధర సబ్ డివిజన్ ఏడీఈ ఇ సత్యనారాయణ రెడ్డి సెక్షన్ ఏఈ తోట రామ్మోహన్ గ్రామ రైతులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు సొంతగా మరమ్మతులు చేయవద్దని సూచించారు. రైతులు ప్రతి ఒక్కరు అధికారికంగా కనెక్షన్ తీసుకొని విద్యుత్ వినియోగించుకోవాలని తెలిపారు. ఏమైనా లూజ్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ గద్దెలు, లైన్లు ప్రమాదకరంగా ఉన్న మా సిబ్బంది దృష్టికి తీసుక వచ్చినచో వాటిని పరిష్కరిస్తాం అని తెలిపారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటేనే లాభదాయకమన్నారు. రైతుల సమస్యల పట్ల అధికారులు స్పందించకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ నారాయణ, లైన్మెన్ శంకర్ విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మాయమాటలు చెప్పి బంగారం దోచుకున్న బిచ్చగాడు..

**సూర్య వీర్నపల్లి**



ఓ గుర్తు తెలియని బిచ్చగాడు మహిళ వద్ద మాయమాటలు చెప్పి బంగారం దొంగిలించిన ఘటన వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాలు ప్రకారం అడవి పదిర గ్రామానికి చెందిన చింతల్ టానా లక్ష్మి వ్యవసాయం పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది. శుక్రవారం ఉదయం ఇంటి ముందుకు గుర్తుతెలియని 35 సంవత్సరాల వయస్సు గల బిచ్చగాడు వచ్చి నీ కుమారునికి ప్రాణగండం ఉన్నదని ఆయన బ్రతకడని మాయ మాటలు చెప్పి ఇంట్లో నుంచి బియ్యం తీసుకొచ్చి ఇస్తే మంచిగా చేస్తానని చెప్పాడు. నమ్మిన లక్ష్మి కొంత బియ్యాన్ని తీసుకొచ్చి ఆ బిచ్చగాడు చేతిలో పెట్టింది. అనంతరం ఆ లక్ష్మి అనే మహిళకు ఏదో రసాయనంతో కూడుకున్న బొట్టును ఆమెన్ నుదటన పెట్టడంతో మహిళా కోల్పోయి ఆ బిచ్చగాడు ఏమి చెప్తే అది చేసింది. పక్కనే ఉన్న తన కూతురు పావుతులం బంగారాన్ని ఆ బియ్యంలో వేసి ఉంచమన్నాడు. అనంతరం గంట తర్వాత అట్టి బియ్యాన్ని తీసి చూడమని అక్కడ నుంచి జారుకున్నాడు. కొద్దిసేపు అయినా తర్వాత అనుమానం వచ్చిన బాధితురాలు లక్ష్మి ఆ బియ్యంలో పావులు తులం బంగారం వెతకగా దొరకకపోవడంతో పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అలాగే వీర్నపల్లి మండల ప్రజలకు ఎస్ఐ లక్ష్మణ్ సూచన చేస్తూ ఎవరైనా సరే మీ మీ ప్రాంతాలలో మీ గ్రామాలలో, మీ కాలనీలలో బుజ్జి తల్లి వ్యక్తులు వచ్చి మేము అది చేస్తాం ఇది చేస్తామని మాయమాటలు చెప్తే నమ్మకూడదని, అలాంటి వారిపై వెంటనే 100 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ కు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**సూర్య, వీణవంక**



జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు శుక్రవారం ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వీణవంక మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భారీగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా అన్నదానం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ 11వ వార్డు కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆభగవంతుని కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఆయన పై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసరి రాజశేఖర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘననివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు సందవేణి ప్రశాంత్ యాదవ్, GMPS జిల్లా ఉపాధ్యక్షులు జీల ఎల్లయ్య యాదవ్,పాశం బాలయ్య యాదవ్,పాశం వేణు యాదవ్, పెంకర్ల ప్రశాంత్ యాదవ్,పాశం నర్సయ్య యాదవ్, ముడికే కనకయ్య యాదవ్, సందవేణి నర్సయ్య యాదవ్,మల్లయ్య యాదవ్,తిరుపతి యాదవ్ లు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సారయ్య గౌడ్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయం నుంచి వ్యవసాయ కార్యాలయం వరకు రూ ఐదు లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయిస్తూ గ్రామ ప్రగతికి బాటలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేన సదయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, సబ్బని రాజమల్లు, మాజీ ఎంపీటీసీ రావి సదానందం, నాయకులు బంగారు రమేష్, మాదాసు సతీష్,సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ఎనగంటి రవి, జిన్న రామచంద్రారెడ్డి, తాండ్ర కృష్ణ, పోట్యాలమొండయ్య, తాండ్ర సురేష్, ఆషాడపు సురేష్, నేదురు రమేష్, ప్రేమ్ సాగర్, ధ్యాగేటి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి... బిఆర్ఎస్ యూత్ నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య కరీంనగర్**

నిరుద్యోగ JAC హైదరాబాద్ లో ముట్టడి పిలుపు సందర్భంగా కరీంనగర్ లో బిఆర్ఎస్వి... బిఆర్ఎస్ యూత్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తో పాటు ఆరే రవి గౌడ్, పటేల్ సుధీర్ రెడ్డి, చుక్క శ్రీనివాస్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, బోనకుర్తి సాయి కృష్ణ, నదీం, అన్వేష్ తదితరులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరు ఏ పిలుపునిచ్చినా బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వానికి ఆనవాయితీ అయిందని నిరుద్యోగుల పిలుపునకు మా పార్టీకి ఎం సంబంధం అని ప్రశ్నించారు. సర్పంచ్ లు పిలుపునిచ్చిన నిరుద్యోగులు పిలుపునిచ్చినా వ్యాపారులు పిలుపునిచ్చినా ఒక బిఆర్ఎస్ పార్టీ వాళ్ళను అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటే ఈ దుస్థితి వచ్చేది కాదు అని అన్నారు.ఈ అక్రమ అరెస్ట్ లకు భయపడేదని లేదు అని ఈ అరెస్ట్ లను ఖండిస్తున్నాను అని అన్నారు.



### దొడ్డి కొమరయ్య ఆశయాలను,లక్ష్యాలను

# నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి పై ఉంది

### - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**సూర్య, కరీంనగర్**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సమయంలో దేశ్‌ముఖ్‌లను ఎదిరించి పోరాడి అమరుడైన దొడ్డి కొమరయ్య ఆశయాలను, లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ లు కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ క్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,అందె స్వామి,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,బేకుమల్ల సమ్మయ్య,బత్తుల బాబు,గూడెం లక్ష్మీ,నాగెల్లి లక్ష్మారెడ్డి,పిట్టల సమ్మయ్య,కిన్నెర మల్లవ్వ లతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కారోబార్ల సంఘ అధ్యక్షుడిగా మహేష్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం గ్రామపంచాయతి ఉద్యోగుల కారోబార్ల సంఘం అధ్యక్షతన శుక్రవారం కారోబార్ల సంఘ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బేతిగల్ గ్రామానికి చెందిన పల్లెర్ల మహేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా వంతడుపుల రవి, గౌరవ అధ్యక్షులు ఎండి. పాషా, ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కారోబార్లు పాల్గొన్నారు. అసెంబ్లీ మీడియా సలహా మండలి అధ్యక్షుడుగా వల్లంపట్ల గ్రామస్థుడు సీనియర్ జర్నలిస్టు ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..

### నియామక ఉత్తర్వులను జారీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్.

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా సలహా మండలి చైర్మన్ గా మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ద న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్ పొలిటికల్ ఎడిటర్ ఐరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి మండల( టి యూ డబ్ల్యు జె ఐ జె యూ )అధ్యక్షులు మారుపాక అనీల్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఐరెడ్డి శ్రీనివాస్ నియమాకం పట్ల మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్, సీనియర్ పాత్రికేయుడు మారుపాక అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. తోటి జర్నలిస్ట్ రాష్ట్ర స్థాయి పదవిలో కొనసాగడం అభినందనీయమన్నారు.

## ఆర్జీ-3 ఎఫ్&ఏ డీజీఎం గా సురేఖ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3,అడ్రియాల ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ (ఎఫ్%ఏ%ఏ) డీజీఎం గా సీ.జే.సురేఖను నియమిస్తూ యజ మాన్యం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పని చేస్తున్న ఏజీఎం పోకూరి. శ్రీనివాస్ లు జీఎం గా పదోన్నతి పొంది,కొత్తగూడెం బదిలీ అయ్యారు. సురేఖ ను భూపాల పల్లి నుండి ఇక్కడకు బదిలీ చేసారు. సీనియర్ అకౌంట్ ఆఫీసర్ నాగుల శిరీష ఆర్జీ-3 నుండి ఆర్జీ-2 కు బదిలీ అయ్యారు.

## అంతర్జాతీయ సహకార సంఘాల ఆవశ్యకత

### - నిర్వహణపై అవగాహన కార్యక్రమం

**సూర్య, కరీంనగర్**



స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్ విద్యాధికారి వి. గంగాధర్ సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ. నిర్మల ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంఘాల ఆవశ్యకత నిర్వహణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతదేశం లో సహకార సంఘాలు 1901 సంవత్సరంలో ప్రారంభం అయ్యాయని జిల్లా సహకార సంఘ ప్రతినిధి రామానుజాచార్య వివరించారు. నుస్తులాపూర్ మహిళా సహకార సంఘం ప్రతినిధి పుష్పలత మాట్లాడుతూ సహకార సంఘం మహిళా అభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. కె. సత్యనారాయణ కెడిసిసి బ్యాంకు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న సంఘాలు సహకార సంఘాలు అని వివరించారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి వి. గంగాధర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థ అనేది మన జీవితంలో ఒక భాగమని, సహకార సంఘాలు ద్వారా మహిళా సాధికారతకు ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ యస్ యస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి. వెంకటరాజిరెడ్డి, సీనియర్ అధ్యాపకులు కనకయ్య, శ్రీనివాస్, సునీల్, మంజుల వివిధ సహకార సంఘాల ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ నేతలు

**సూర్య, జమ్మికుంట**

ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆదేశానుసారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నేతలు తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమనేని పర్శ రామారావు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సదానందం రాజేశ్వరరావు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాగర్ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి పాతకాల అనిల్ పోతుల శ్రీనివాస్ పైడిపల్లి అయోధ్య గౌడ్ చంచల శ్రీనివాస్ మహేష్ ప్రణయ్ ఎగిత అశోక్ మంద అశోక్ ఆడెపు కిరణ్ గడ్డం రమేష్ మిడిదొడ్డి శంకర్ నరసయ్య సమ్మయ్య లక్ష్మి యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్ సుధాకర్ కమలాకర్ తదితరులు ఉన్నారు



## సాయిబాబా ఆలయంలో ఆషాడమాసం గోరింటాకు మహోత్సవం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని సాయిబాబా మందిరంలో శుక్రవారం ఆషాడ మాసం పురస్కరించుకొని గోరింటాకు మహోత్సవం, లలిత సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యురాలు దండె లావణ్య ఆధ్వర్యంలో ఈ మహోత్సవం నిర్వహించగా సేవా సమితి బృందం సభ్యులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి మాట్లాడుతు ఆషాడమాసంలో అందరు ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషలతో ఉండాలని కోరుకుంటారని అన్నారు. అందులో భాగంగా ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన సాయి మహిళా సేవా సమితి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం లో ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, అరుణ దంపతులు, దండె లింగన్న, దూస రాము, పిట్టల లచ్చన్న, దండె లావణ్య, దూస లావణ్య, కటకం రమాదేవి, దండె జమున, పిట్టల పద్మావతి, బ్రాహ్మణపెల్లి లత, దూస అరుణ, కొత్తూరి స్వతంత్ర భారతి, వొజ్జల భారతి, వెంగళ భారతి, గుర్రం విజయలక్ష్మి, పద్మ, కవిత, సిరిపురం లక్ష్మి, కొత్తపెల్లి మంజుల పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, కరీంనగర్**



మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు సరళ్ జగ్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వెలిచాల రాజేందర్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపు మోహన్, అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ముక్క భాస్కర్, మూల రవీందర్ రెడ్డి, పడిశెట్టి భూమయ్య, ఆకుల నరసయ్య, గంట కళ్యాణి శ్రీనివాస్, హర్ష మల్లేశం, మల్లికార్జున రాజేందర్, ముద్దసాని క్రాంతి, బట్టు వరప్రసాద్, గందె కల్పన, తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయులు గౌడ్ ఎంపిక పట్ల హర్షం

**సూర్య, ఎలిగేడు**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా అడ్వైజర్ కమిటీ మెంబర్ గా ఎలిగేడుకు చెందిన బుర్ర ఆంజనేయులు గౌడ్ నియామకం పట్ల పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ బస్సులో చలో హైదరాబాద్.

- పార్టీ అధ్యక్షుడి కార్యక్రమంలో పాల్గొనేందుకు బస్సులో బయలుదేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**సూర్య, జగిత్యాల**



కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్న ఎల్బీ స్టేడియం లో జరిగే మహాసభకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ తరలి వెళ్లారు. నియోజకవర్గ గ్రామ,వార్డు స్థాయి నాయకులతో కలిసి ఆర్ టి సి బస్ లో ఎమ్మెల్యే ఉత్సాహంగా బయలు దేరారు. ఎమ్మెల్యే తో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం తో ఎమ్మెల్యే సహచరులు, పార్టీ శ్రేణుల లో మరింత ఉత్సాహం పెరిగింది. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, బాలే శంకర్, బొద్ద రాజు, నాయకులు ఎల్లి రమేష్, దూమల రాజ్ కుమార్, వృద్ధి తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన తక్కళ్లపల్లి విద్యార్థులు

**సూర్య - కథలాపూర్**

రాష్ట్ర స్థాయి పోటీలకు తక్కళ్లపల్లి గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఎంపికైనట్లు శుక్రవారం పి ఈ టి రాజేష్ తెలిపారు. రెండు రోజుల క్రితం జగిత్యాల లోని స్వామి వివేకానంద మిని స్టేడియంలో జరిగిన తెలంగాణ ట్రైయాతలాన్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ అండర్ -10 బాలికల 60 మీటర్ల విభాగంలో ఉన్నత పాఠశాల 6 వ తరగతి విద్యార్థిని పిట్టల హిమశ్రీ జిల్లా స్థాయిలో రెండవ బహుమతి, ప్రాథమిక పాఠశాల 5 వ తరగతి విద్యార్థిని గుగ్గిళ్ళ నిత్యశ్రీ జిల్లా స్థాయి లో మొదటి స్థానం లో నిలిచి ఈ నెల 6న హనుమకొండ జె ఎన్ ఎస్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరిని పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు రవీందర్ , ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మంత్రి వివేక్ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- వివేక్ ను సన్మానించుకోవడంతో పాటు గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది**
**- ఐఎన్ టియుసి నేత బాబర్ సలీం పాషా**

సూర్య-గోదావరిఖని



తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం గోదావరిఖని పట్టణంలో సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్ టియుసి) సీనియర్ నేత, ఎన్టీపీసీ ఎన్.బి.సి మెంబర్ బాబర్ సలీం పాషా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐఎన్ టియుసి సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి తో కలిసి మాట్లాడారు. సీనియర్ పార్లమెంటేరియన్ గా, కేంద్ర మంత్రిగా దివంగత నేత జి.వెంకటస్వామి(కాకా) సింగరేణి కార్మికులకు, పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సింగరేణి సంస్థ నష్టాల ఊబిలోకి కూరుకుపోయి ఒక దశలో ఇక సంస్థ మనుగడే ప్రమాదకరంగా మారిన సమయంలో కాకా వెంకటస్వామి సింగరేణి సంస్థను కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన తనయుడు వివేక్ ఎంపీగా ఉన్న సమయంలో మూతపడినారు రామగుండం ఎరువుల కర్మాగారానికి సంబంధించిన రూ.10 వేల కోట్ల బకాయిలను అప్పటి కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి తీసి వేయించడం జరిగిందని, ఆయన కృషి ఫలితంగానే ఇప్పుడు ఆర్ఎఫ్ సిఎల్ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాకా తనయుడు వివేక్ వెంకటస్వామికి మొదటిసారిగా మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందని, అందులోనూ కార్మిక శాఖ మంత్రిగా ఆయన సేవలు ఇక్కడి కార్మిక క్షేత్ర ప్రజలకు అవసరమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారని వారికి సంబంధించిన అనేక అంశాలను, వారికి ఇంకా రావలసిన వసతులు, సదుపాయాల కల్పన విషయంలో మంత్రి వివేక్ వెంకటస్వామి తో మాట్లాడి అవసరమైతే కొట్లాడి సాధించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఐఎన్ టియుసి తో పాటు ఇతర కార్మిక సంఘాలు సైతం మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానించేందుకు ముందుకు రావడం జరుగుతుందని, ఆయన సామాజిక వర్గానికి సంబంధించిన మాల కులస్తులు కూడా స్వయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అన్ని వర్గాల కార్మికులు వివేక్ వెంకటస్వామి సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయనను సన్మానించుకోవడంతో పాటు గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాబర్ సలీం పాషా గుర్తు చేశారు. ఆదివారం మధ్యాహ్నం గోదావరిఖని పట్టణంలోని ఆర్.కే గార్డెన్స్ లో జరగబోయే సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బండి సదానందం యాదవ్, బందారపు మల్లికార్జున్ గౌడ్, రాచకొండ కోటేశ్వరులు, తొగరి తిరుపతి, బి.చందర్, విజయ మోహన్, ఎం.దీపక్, రమేష్, కలువల సంజీవ్, దుబాసి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ నిధికి దుబాయ్ వారధి సంఘం విరాళం

సూర్య,రాయికల్



రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన దుబాయ్ వారధి సంఘం సభ్యులు సైనిక సంక్షేమ నిధికి రూ.20,000 విరాళంగా అందజేశారు. రామాజీపేట గ్రామానికి చెందిన పలువురు యువకులు ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశానికి వెళ్లి కూలి పనులు చేస్తూ,ఒక పక్క కుటుంబానికి చేయూతనందిస్తూ,మరోపక్క సామాజిక సేవకు తమ వంతు కృషి చేస్తున్నారు.దీనిలో భాగంగానే ఇటీవల గ్రామానికి చెందిన పలువురి పేద కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందజేశారు.కాగా శుక్రవారం దుబాయ్ వారధి సంఘ సభ్యులు కలిసి సైనిక సంక్షేమ నిధి పేరిట బ్యాంక్‌లో రూ. 20,000 జమ చేసి,అట్టి డి.డి ని రాయికల్ తహసిల్దార్ నాగార్జున కు వారధి సంఘం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో దుబాయ్ వారధి సంఘం సభ్యులు మాజీ సర్పంచ్ దశమంద వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరి నరేందర్, ఆకుల సత్యం,పల్లికొండ రాజేందర్,పల్లికొండ రాజేష్, రాజు,కనికరపు రాజేష్, గ్రామ నాయకులు కోల రాజు,ఏనుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్య కోరుట్ల రూరల్



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఇంటర్మీడియట్ 2007-09 సంవత్సరాలకు చెందిన శ్రీ విద్యార్థి జూనియర్ కాలేజ్ బ్యాచ్ ఈరోజు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం వెంకటాపూర్ గుట్టపై నిర్వహించుకు న్నారు. అప్పటి ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. అలనాటి చిలిపి చేష్టలు, ఒకరినొకరు ఆప్యాయంగా తీపి గుర్తులను పంచుకున్నారు. అప్పటి విద్యార్థులు కొందరు మృతిచెందగా వారికి నివాళులర్పించారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**- సేవ కార్యక్రమంలో గొప్ప అనుభూతిని ఇచ్చింది**
**- యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాడెం శ్రీనివాస్ పటేల్**

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం నాగేపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, వకీల్ పల్లి మైన్‌లో బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న నాడెం శ్రీనివాస్ పటేల్ పుట్టిన రోజు సందర్భంగా రత్నాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ సింగరేణి యువ బలగం సభ్యులు చేస్తున సేవ కార్యక్రమాలు చూసి నేను కూడా నా వంతు సహాయం చేయాలనుకొని వీరిని సంప్రదించాను. రత్నపూర్ లోని నివాసం ఉంటూ కూలి పని చేస్తూ జీవనం కొనసాగించే వీరు కుటుంబ పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తికి ఇటీవల ప్రమాదంలో కాలు విరగగా మూడు నెలలా నుండి మంచానికే పరిమితం అవడంతో పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. సింగరేణి యువ బలగం టీం ద్వారా విషయం తెలుసుకొని నా పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. మన సంతోషకరమైన సమయంలో పేదవారికి అండగా ఉండాలని ఆలోచనతో నడుస్తున్న సింగరేణి యువ బలగం సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం గొప్ప అనుభూతిని ఇచ్చిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి,మేకల మారుతి, పాశం శ్రీనివాస్ రెడ్డి, విరాగోని సంతోష్ , సంధి శ్రీనివాస్ రెడ్డి మరియు నాగేపెల్లి గ్రామ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వేగోలపు సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**- ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు**
**- యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్**

సూర్య గంభీరావుపేట



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలను గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అమరజీవి కొమరయ్య అందుకో జోహార్లు కొమురయ్య అంటూ నినాదాలు చేశారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తి తెలంగాణ ఉద్యమాల చరిత్రలో స్థిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. 1946 జూలై 4న దేశముకులు దొరల అణచివేతలపై తిరుగుబాటు చెలరేగిన సమయంలో కడవెండిలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీలో దొడ్డి కొమురయ్య ధ్వజమెత్తాడు. ముందు వరుసలో ఉండి నినాదాలు చేస్తున్న దొడ్డి కొమరయ్యకు గుండెల్లో బుల్లెట్లు దిగాయని, అయినా భయపడకుండా పిడికిలి బిగించి జై ఆంధ్ర మహాసభ అంటూ చివరి శ్వాసలోనూ ఉద్యమ నినాదాలు పలికాడని ఆయన చేసిన సేవలను కొనియాడాడని కృష్ణకాంత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్లేశం యాదవ్, యాదవ సంఘం నాయకులు కోట లింగం యాదవ్, కొండి దేవేందర్ యాదవ్, మామిడ్ల రాజు యాదవ్, చీకుటి మహేష్ యాదవ్, పిల్లి మల్లయ్య యాదవ్, గుడికాడి శ్రీకాంత్ యాదవ్, రమేష్ యాదవ్, గుడికాడి బాలయ్య, మాలవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంస్థల పాత్ర,ప్రాధాన్యత పై అవగాహన సదస్సు

సూర్య,రాయికల్



అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకొని రాయికల్ సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార సంస్థల పాత్ర,ప్రాధాన్యత పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు దేశ అభివృద్ధి లో సహకార సంస్థల పాత్ర, ప్రాధాన్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలో ఉన్న వివిధ సహకార సంఘాల ఏర్పాటు,నిర్వాహణ, ప్రాదాన్యం గురించి అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్ గౌడ్,సంఘం సి.ఈ.ఓ.ఎ.రవికుమార్ వివరించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పొన్నం రమేష్,అల్లిపూర్ సంఘం సి.ఈ.ఓ.టి. ఉపేందర్, సంఘా సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి

సూర్య కోరుట్ల రూరల్



వెంకటాపూర్ గ్రామంలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల పనులను ఎంపీడీఓ ఓదెల రామకృష్ణ పరిశీలించి లబ్దిదారులను త్వరగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఎంపీడీఓ పలువురి ఇండ్లను సందర్శించి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతీ ఒక్కరు విధిగా పరిశుభ్రత పాటించాలని సూచించారు.పరిసరాల శుభ్రత పాటించని వారికి 500/-రూపాయలు జరిమానా విధించాలని పంచాయతీ కార్యదర్శి నరేష్‌ని ఆదేశించారు.

## మండల బీజేపీ జనరల్ సెక్రటరీగా తొట్ల రాజు

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండల బీజేపీ పార్టీ జనరల్ సెక్రెటరీగా కల్వచర్లకు చెందిన తొట్ల రాజును నియమించినట్లు మండల అధ్యక్షులు కొండు లక్ష్మణ్ తెలిపారు. తొట్ల రాజు మాట్లాడుతూ నా నియమకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డికి, మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి, మండల అధ్యక్షులు కొండు లక్ష్మణ్‌కి ధన్యవాదములు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం పనిచేస్తామన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ కోనిజేటి రోశయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచందర్ రావు, ఎంపీ ఓ ఆరిప్, ఏపీవో మంజుల, సూపర్ ఇండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్, జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి, కార్యాలయ ఆపరేటర్ సంపత్, సతీష్, సునీల్ సిబ్బంది శ్రీనివాస్, సారయ్య, ఆశ్రప్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో హక్కులు సాధించుకుంటాం

**- జీ ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్**

**సూర్య తిమ్మాపూర్**

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో గొర్ల కాపరుల హక్కులు సాధించుకుంటాం అని కాల్వ సురేష్ అన్నారు. దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ 8 వ డివిజన్ అల్గునూర్ లో దొడ్డి కొమురయ్య కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన మరణం తో రైతాంగ పోరటం ఉవ్వెత్తున ఎగసి



3000 గ్రామాలకు విముక్తి కలిగి గ్రామ స్వారాజ్యాలను ఏర్పాటు జరిగిందని వేల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని అన్నారు. ఆయన స్ఫూర్తి తో రానున్న రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం నుండి రావాల్సిన హక్కులు సాధించుకుంటాం అని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ అయిన ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల సభ్యులకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ చేసే వరకు ప్రభుత్వం పై పోరాటం సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్గునూర్ మాజీ కార్పొరేటర్ సల్ల శారదా రవీందర్, నాయకులు వేల్పుల కొమరయ్య యాదవ్, తమ్మనవేని ఓదెలు యాదవ్, మారం రవి యాదవ్,పోలం అనిల్ యాదవ్,పొలగాని కుమార్ యాదవ్,మారం బొందాలు యాదవ్,ముంజ సంపత్,ముంజ తిరుపతి, రాము, నవీన్, సింగం కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిమ్స్ ఒలంపియాడ్‌లో కృష్ణవేణి విద్యార్థులు ప్రతిభ

**సూర్య, సెంటినరీ కాలనీ**





పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సిమ్స్ ఒలంపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. ఈ సెమ్స్ ఒలంపియాడ్ ఫలితాలలో హిమ వర్షిణి ఆల్ ఇండియా లెవల్ నేషనల్ 2వ ర్యాంకుతో పాటు 5000/- రూ.లు, నిఖిల్ రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకు తో పాటు 1250/-రూ.లు, సాయి వర్షిణి జోనల్ స్థాయి 1వ ర్యాంకు, అశ్వంత్ జోనల్ స్థాయి 3వ ర్యాంకు, సహస్ర జోనల్ స్థాయి 5వ ర్యాంకు, ప్రజ్ఞయ జోనల్ స్థాయి 5వ ర్యాంకులు సాధించగా వారిని హైదరాబాదులోని బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు అరకాల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఉన్నత ప్రమానాలతో కూడిన పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు అన్ని రకాల పోటీ పరీక్షలను తట్టుకునేలా సిద్ధం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను శాలువతో సత్కరించి మెమెంటులతో పాటు నగదు బహుమతిని అందజేశారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ చందు పట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో కూడా ఘనంగా సన్మానించారు. ఈ విజయం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యాయామ ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ ఉన్నత పాఠశాల సారంగపూర్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్న అనంతుల రవీందర్ డిపార్ట్మెం ట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభా గంలో ఫిజికల్ పర్ఫామెన్స్ ఆఫ్ ఎలైట్ కోకో ప్లేయర్స్ ఇన్ తెలంగాణ పై పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందా రు.ఈ సందర్భంగా రవీందర్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అభినందించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి నాయకున్ని పరామర్శించిన కేంద్ర మంత్రి

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు కుమ్మరి దిలీప్ ఇటీవల ప్రమాదానికి గురై రెండు కాలు విరగగా శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శిం చారు. ఆయన వెంట బిజెపి జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## యూరియ కొరకు రైతులు ఆందోళన చెందవద్దు

**- జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి**

**సూర్య జూలపల్లి**



జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియ అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంతో పాటు అన్ని ఎరువులు,పురుగు మందులు, విత్తన దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రైతులకు కావాల్సిన యూరియ అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ఇప్పుడే విత్తనాలు వేస్తున్నారని, ఎరువులు వేసే సమయం రాలేదన్నారు.రైతులు ముందస్తుగా యూరియను కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారని జిల్లా రైతులకు సరిపడా యూరియ ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తమని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచుతామని తెలిపారు.మండలంలో సొసైటీ, ప్రైవేటు ఎరువుల దుకాణాలలో కలుపుకొని 57 మెట్రిక్ టన్నుల యూరియా,103 టన్నుల,కాంప్లెక్స్,11టన్నుల పొటాష్, 13 టన్నుల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ నిల్వలు ఉన్నాయన్నారు. మండలంలో ఇప్పటి వరకు మొత్తం 106 టన్నుల యూరియా సరఫరా జరిగిందని ఇంకా 1394 టన్నుల యూరియా ఈ సీజన్‌కు అందుబాటులో ఉంచుతామని రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. డీలర్లు యూరియ బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన వెంట ఏవో ప్రత్యూష ఉన్నారు.

## 6న జాతీయ జూనియర్ హకీ క్రీడాకారుల ఎంపిక

**సూర్య, హుజురాబాద్:(2)**

ఈనెల 6వ తేదిన సికింద్రాబాద్ రైల్వే గ్రౌండ్‌లో జాతీయ జూనియర్ బాల, బాలికల సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా హాకీ క్రీడాకారులు, జిల్లా ఇంచార్జి సెక్రటరి మహమ్మద్ తారీక్ అలీ, జాయింట్ సెక్రెటరి తిరునగరి శ్రీనివాస్‌లు తెలిపారు. ఆసక్తి కలిగిన జూనియర్ హాకీ క్రీడాకారులు కరీంనగర్ లో తమ పేరు నమోదు చేసుకోవాలని వారు కోరారు. జనవరి 1, 2006 లోపు జన్మించిన వారు అర్హులని, సెలక్షన్‌లో పాల్గొనే క్రీడాకారులు హాకీ ఇండియా ఐడి కార్డ్, ఆధార్ కార్డ్, పుట్టిన తేది ధ్రువీకరణ పత్రము ఒరిజినల్, జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలని వారు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7075667465, 9949029440 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హైదరాబాద్‌లో జరిగే కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నిర్వహించే సమావేశానికి శుక్రవారం హుజురాబాద్ నుండి వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు వాహనాల్లో తరలి వెళ్లారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు వాహనాల్లో తరలి వెళ్లారు.

## ఆత్మీయ సమ్మేళనంకు తరలి వెళ్లిన కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు

**సూర్య బోయినపల్లి**



జై బాపు జై భీం జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విచ్చేస్తున్నారు. చొప్పదండి శాసన సభ్యులు సత్యం పిలుపు మేరకు బోయినపల్లి మండలంలోని 23 గ్రామా ల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు భారీ బహిరంగ సభ కు తరలి వెళ్లరు. ఈ కార్యక్రమనికి బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, మెరుపుల మహేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉయ్యాలా శ్రీనివాస్ గౌడ్, పిట్టల రమేష్, మాజీ సర్పంచ్ కోరేపు నరేష్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల నగేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ హుస్సేన్,నల్ల మోహన్, అమ్మిగల్ల గోపాల్, మంద వెంకటేష్, ఎండీ రఫీ, జాగిరి వెంకటేష్,ధర్మయ్య,మండలంలోని 23 గ్రామాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితరులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి...

**- జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి బొప్పరాతి నారాయణ**

**సూర్య మల్యాల**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి బొప్పరాతి నారాయణ అన్నారు.శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి తరగతి గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు రెగ్యులర్‌గా హాజరు కావాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుమందు పదార్థాలకు దూరంగా ఉండాలని, లేనిచో భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల నేర ప్రవృత్తి పెరుగుతుందన్నారు. త్వరలోనే అన్ని జూనియర్ కళాశాలల్లోని తరగతి గదుల్లో సీసీ కెమెరాలు అమర్చడం జరుగుతుందన్నారు. విద్యాబోధనలో నాణ్యత కోసం ప్రతి తరగతి గదిలో సీసీ కెమెరాలు అమర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి. శ్రీవాణి అధ్యాపకులు అత్తినేని శ్రీనివాస్, యముల శ్రీనివాస్, మహమ్మద్ నవాబ్, వేనపెల్లి సంధ్య, పురాణం శ్రీధర్, బాసని నరేష్, దమ్మయ్య గారి శ్రీకాంత్, గగడం రచన, కేశవేణి శ్రీనివాస్, నగునూరి పూర్ణిమ, కడారి అనూష, లైబ్రేరియన్ ఆవారి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ నేతలు

**సూర్య గంభీరావుపేట**



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు శుక్రవారం గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖరిగే వస్తుండడంతో మండలం నుండి పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు,నాయకులు కోట లింగం, కొక్కు రాజం తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ

**సూర్య మల్లాపూర్**

మండలంలోని సిరిపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహశీల్దార్ రమేష్ శుక్రవారం తనిఖీ చేసి విద్యార్థులతో భోజనం చేసారు. భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. మెనూ ప్రకారం లేకపోయిన నాణ్యత ప్రమాణాలు పాటించకపోయిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మధ్యాహ్నభోజన నాణ్యతను ఉపాధ్యాయులు తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. ఇక్కడ ఆర్ఐ రాజేష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.